విశాలాంధ్ర

శుక్రవారం 17 అక్టోబరు 2025 8 పేజీలు

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

నెలాఖరుకు 3 లక్షల ఇళ్లు గృహప్రవేశాలు

- జిల్లాలో 12,345 ఇళ్లను సిద్ధం చేయాలి
- లక్ష్య సాధనలో వెనుకబడిన అధికారులు, సహాయకులపై చర్యలు
- కలెక్టరు కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర -ఏలూరు: జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో గురువారం జిల్లాలో "గృహ నిర్మాణాలు ప్రగతిపై" సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఇళ్ల నిర్మాణాలు 12,345 టార్గెట్ కాగా 10,565 పూర్తి చేసి ఇంకా 1,780 ఇళ్లు పూర్తి చేయకపోవడంపై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. మండలాల వారీగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. బాగా వెనుకబడిన మండలాలు డిఇ, ఏఇ, ఇంజనీరింగు అసిస్టెంటు, మండల ఇన్‌చార్జిలతో టార్గెట్ వెనుకబడుట కారణాలను చెప్పమని జిల్లా కలెక్టరు నిలదీశారు. వారం రోజుల్లో 403 ఇళ్లను పూర్తి చేసి, మిగిలిన వాటిని ఈ నెల చివరినాటికి పూర్తి చెయ్యాలని ఆదేశించారు. సమావేశానికి హాజరుకాని ఐదుగురు ఇంజనీరింగు అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చెయ్యాలని జిల్లా గృహ నిర్మాణశాఖ పిడి జి.సత్యనారాయణను కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల చివరినాటికి 3 లక్షల ఇళ్లను సామూహిక గృహప్రవేశాలకు సన్నాహాలు చేస్తుందన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాల లక్ష్యసాధనలో అధికారులు కలిసికట్టుగా పనిచేసి మంచి ప్రగతిని సాధించాలని, లక్ష్య సాధనలో వెనుకబడిన ఆయా అధికారులు, సహాయకులుపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ నెల18వ తేదీ హౌసింగు డే (ప్రేరణ) రోజున లబ్ధిదారులతో అవగాహన సదస్సులు నిర్వహించాలని, గృహ నిర్మాణాలలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లను తొలగించి అవసరమైతే కొత్తవారిని నియమించు కుని పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహనిర్మాణ పిడి జి.సత్యనారా యణ, ఈఈలు, డిఇలు, సహాయ ఇంజనీర్లు, ఇంజనీరింగు అసిస్టెంట్లు, మండల ఇన్‌చార్జిలు, జిల్లా గృహ నిర్మాణశాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో ప్రత్యేక వైద్య సేవలు

- క్యాన్సర్ రోగులకు అంకాలజీ విభాగం ఏర్పాటు
- కలెక్టర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యాధికారులు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గురువారం రాజమహేంద్రవరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, వైద్య పరికరాల స్థితి, సిబ్బంది భర్తీ, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఆసుపత్రి పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, ▶మిగతా 2లో..

31న ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

ఘనంగా నిర్వహించాలి :
ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు

విశాలాంధ్ర-తణుకు: ఈనెల 31న దేశంలో తొలి కేంద్ర కార్మిక సంఘం ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు పిలుపునిచ్చారు. గురువారం తణుకు శ్రీ సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ వద్ద జరిగిన స్పిన్నింగ్ మిల్స్ ▶మిగతా 2లో..

కోనసీమపై దయ చూపిన ఏసీబీ

- అడుగడుగునా లంచావతారులున్నా పట్టుకున్నది నలుగురినే

విశాలాంధ్ర - అమలాపురం : లంచగొండిల భరతం పట్టే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మీద కనికరం కలిగినట్టే ఉంది. గత ఆరు నెలలుగా కోనసీమ జిల్లాపై దృష్టి పెట్టి ఐదుగురు అవినీతి తిమింగలాలను పట్టారు. చిన్న ఆఫీసర్ పెద్ద ఆఫీసర్ గుమస్తా అటెండర్ అన్న భేదం లేకుండా తమ ఆఫీసులకు వచ్చే సామాన్యులను జల గల్లా పట్టి పీడిస్తున్న లంచగొండిలకు ప్రభుత్వ కార్యాలయాలు వేదికలు అయ్యాయి. గత కొన్నేళ్లుగా కోనసీమ జిల్లా వైపు కన్నెత్తి చూడని ఏసీబీ బుధవారం అమలా పురం తహసీల్దార్ కార్యాలయంపై దాడి చేసి రూ.50,000 లంచం తీసుకున్న కార్యాలయ పెద్దబాసు తహసీల్దార్ అశోక్ ప్రసాద్‌ను జైలుకు నెట్టారు. ఆయనకు సహకరించిన మరో ఉద్యోగిని కూడా శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపించారు. రెండు నెలల క్రితం రాజోలు ఆర్ఐ రాంబాబును ఒక సర్టిఫికెట్ విషయంలో లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. ఉప్పలగుప్తం మండలానికి చెందిన గ్రామస్థాయి ఉద్యోగిని లంచం తీసుకుంటుండగా వలపన్ని కటకటాల వెనక్కి పంపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అడుగుకో లంచగొండి ఉన్నా ఏసీబీ పట్టింది నలుగురు లెక్కే కాదు. ప్రజల్ని కరెన్సీ పింజరి మాదిరి పీల్చుకు తింటున్న అవినీతి పరులు అడుగడుగునా దర్శనమిస్తారు. ఇప్పటికే ప్రభుత్వ జీతాలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రజలు గోల చేస్తున్నా వీరి బల్ల కింద సంపాదన పదింతలు పెరిగిపోవడమే లంచాలు తీసుకుని కోట్లు సంపాదించిన ఘనులు అంబేద్కర్ కోనసీమలో అడుగడుగునా దర్శనమిస్తారు. ఎసిబి కేసుల్లో పట్టుబడినా చట్టంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని అవినీతిపరులు మళ్ళీ తమతమ స్థానాల్లో చేరి లంచావతారం కొనసాగిస్తున్నారు. దానివల్ల ఏసీబీకి పట్టుబడిన ఉద్యోగుల్లో భయం కూడా లేకపోవడం వారిలో బరితెగింపు కారణం అవుతుంది. ప్రభుత్వాలు లంచాల కేసుల్లో పట్టుబడిన వారిని శాశ్వతంగా ఉద్యోగాల నుండి తొలగించి కఠిన చర్యలు తీసుకోకుంటే ఏసీబీ దాడులు చేసినా ఫలితం ఉండడం లేదు. ప్రభుత్వాల్లోనే కొందరు అవినీతి లంచగొండిదారులకు తెరచాటు సహకారం ▶మిగతా 2లో..

18న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ "కార్యక్రమం పరిశుభ్రత దినం" పాటించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ శనివారం 18 తేదీన "క్లీన్ ఎయిర్" థీమ్‌తో పౌరులకు వాయుకాలుష్యం, సంబంధిత ఆరోగ్య సమస్యలను తగ్గించడంపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అందరు అధికారులు, వారి విభాగ సిబ్బంది తమ తమ కార్యాలయాలలో జరిగే పరిశుభ్రత కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ నెల 18వ తేదీన పౌరులకు వాయు కాలుష్యం, సంబంధిత ఆరోగ్య సమస్య లను తగ్గించడం, ప్రజా రవాణాను ప్రోత్సహించడం, చెట్లు నాటడం, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా సైక్లింగ్‌ను ప్రోత్సహించడం, రూఫ్‌టాప్ సోలార్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం, శుభ్రమైన పారిశ్రామిక పద్ధతులను అవలంభించ డం, వాయు కాలుష్యంపై అవగాహన కార్యక్ర మాలు, గాలి నాణ్యతలో మెరుగుదల, కాలుష్య సంబంధిత నష్టాలను తగ్గించడం, మరింత ఆక్సిజన్ ఆరోగ్యకరమైన పౌరులుగా ఉండేందుకు ఎక్కువ నడక, సైక్లింగ్ ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొనాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సూచించారు.

వేతనాలు విడుదల చేసేంతవరకు విధులు బహిష్కరిస్తాం 3

వసతిగృహాల్లో మరమ్మతులు నెలాఖరులోగా పూర్తి చేయాలి 4

నిమజ్జనాలు ముగిశాయి విగ్రహాలు మిగిలాయి 8

నేటి నుంచి ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమావేశాలు

ఉద్యోగ, కార్మికవర్గ డిమాండ్ల కోసం ఉధృత పోరాటాలపై దృష్టి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : రెండురోజుల పాటు జరగనున్న ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమావేశాలలో కార్మిక, ఉద్యోగ, కార్మికవర్గాల సమస్యలపై లోతుగా చర్చిస్తారని, వాటి పరిష్కారానికి జరుగుతున్న పోరాటాలను ఉధృతం చేసేందుకు తగు కార్యాచరణను నిర్ణయిస్తారని ఏఐటీయూసీ ఏరియా సమితి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు ఏఐటీయూసీఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు, కార్యదర్శి మందలపర్తి హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, నాయకులు తాడికొండ శ్రీనివాసరావు, పోలిరాతి ఆదినారాయణ, కోశాధికారి ▶మిగతా 2లో..

సూపర్ సేవింగ్స్, సూపర్ జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు పట్టణంలో సూపర్ సేవింగ్స్ సూపర్ జిఎస్టి అనే నినాదంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో నూజివీడు బస్టాండ్ నుండి చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వరకు 100 వాహనాలతో కార్లు, ఆటోలతో భారీగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. నూజివీడు రవాణా శాఖ అధికారులు బాలేంద్ర శేఖర్, కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనను నూజివీడు మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ ప్రారంభించారు. రవాణా శాఖ అధికారి బాలేంద్ర శేఖర్ మాట్లాడుతూ గత నెల 24 నుండి ఈ నెల 19 వరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంటూ ప్రచార కార్యక్రమాల నిర్వహణలో భాగంగా గురువారం నూజివీడులో కార్లు, ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించామని ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్న వాహనాలు, ట్రాక్టర్లు, కారులకు గతంలో 28% ఉన్న జీఎస్టీని 12% కి తగ్గించారని, వాహనాలకు థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ 12% శాతం నుండి 5% తగ్గించారని, వాహన టైర్లపై కూడా 12% నుండి 5% తగ్గించినట్టు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు.

అనుమతుల్లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠినచర్యలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని తహసీల్దారు నాగరాజు పేర్కొన్నారు. తహసీల్దారు మాట్లాడుతూ దుకాణాల వద్ద ఫైర్ సేఫ్టీ తప్పనిసరిగా ఉండాలని, ఊరికి దూరంగా దుకాణాలు ఏర్పాటు చేయాలని, ఇండ్ల మధ్యలో విక్రయ దుకాణాలు పెట్టవద్దని, దుకాణాల వద్ద చిన్నారులను ఉపయోగించుకోవద్దని అన్నారు. లైసెన్స్ ఉన్నవారు మాత్రమే బాణాసంచా విక్రయాలు జరపాలని తహసీల్దారు తెలిపారు.

గూగుల్ రాక లోకేష్ పనితీరుకు నిదర్శనం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ రావడం నారా లోకేష్ పని తీరుకు నిదర్శనమని రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. మేఘలాదేవి ఇంటి వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం, నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం ఒక యజ్ఞంలా నిరంతరం పనిచేస్తున్నారన్నారు. లోకేష్ లాంటి నేత నిరంతర కృషి వల్ల రాష్ట్రం త్వరలోనే దేశంలోని ఉన్నతశ్రేణి ఐటీ హబ్‌గా మారనుందన్నారు. సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంలో, ఐటీ ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఎసెంచర్ వంటి ప్రపంచస్థాయి కంపెనీలన్నీ క్యూ కడుతున్నాయని మేఘలా దేవి సంతోషం వ్యక్తం చేశారు.

సమావేశాలు (1వ పేజీ తరువాయి)

అల్లం కుమారస్వామి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమావేశాలు అక్టోబర్ 17,18 తేదీల్లో తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో సమీపంలోని కామ్రేడ్ పూడి సుబ్బారావు ప్రాంగణం(హొటల్ సెలెక్షన్ (గ్రాండ్)లో జరుగుతున్నాయి. రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన ఏఐటీయూసీ రాష్ట్రస్థాయి నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు 150 మంది సమావేశాలకు హాజరు అవుతున్నారని వారు ఆ ప్రకటనలో వెల్లడించారు. దేశంలో కార్మికోద్యమం అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న తరుణంలో ఈ సమావేశాలు జరుగుతున్నాయని, సమస్యల పరిష్కారం కోసం కార్మికవర్గం సాగిస్తున్న పోరాటాలను ఉధృతం చేయడంపై, ఏఐటీయూసీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడానికి రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో చర్చ జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ తెలిపారు. పాతికేళ్ల తర్వాత తాడేపల్లిగూడెంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నాయని, ఈ సమావేశాలను జయప్రదం చేయడానికి ఏరియా సమితి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఏసీబీ

(1వ పేజీ తరువాయి)

అందిస్తున్నారు. అయినప్పటికీ అలాంటి వారిపై చర్య తీసుకునే వారే కరువయ్యారు. ఆ స్థాయి ఈ స్థాయి అని లేదు లంచాలకు ఏ స్థాయికైనా దిగజారిపోయి మరి దిగమింగుతున్నారు. ఆస్తులు, బంగారం, అపార్ట్మెంట్లు ఒక్కటేమిటి కాదేది లంచాల కనర్హం చందాన తయారైంది. వీరికి వచ్చే జీతం ఎంత వీరు వీరు కుటుంబాలు చేసే సోకులు విలాసాలు చూస్తే ముక్కున వేలేసుకుంటారు. అవినీతి లంచాల సొమ్ము దిగమింగి లంచగొండ్లను పట్టి కటకటాల వెనక్కి నెట్టాల్సిన అవినీతి నిరోధక శాఖ అడ్రస్ కనపడటం లేదు. జిల్లాలో పోస్టింగ్ సంపాదించిన అనతి కాలంలోనే కుబేరులవుతున్నారు. అన్ని జిల్లాల్లోనూ అవినీతి నిరోధక శాఖ కార్యాలయాలను తెరిచి పగడ్బందీగా ఉద్యోగులను నియమించిన ప్రభుత్వం అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రంలో కూడా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ని ఏర్పాటు చేశారు. పుంకాను పుంకాలుగా అవినీతి లంచగొండ్లు పుచ్చిపోయినా ఏసీబీ అధికారులకు కనబడటం లేదని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. దశాబ్దాల తరబడి ఒకే ప్రభుత్వ కార్యాలయంలో పాతుకుపోయిన ఉద్యోగులు కోట్లకు పడగలెత్తినా నీకు అక్రమ సంపాదన ఎలా వచ్చిందని నిలదీసి చర్యలు తీసుకున్న ఏసీబీ అధికారులు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భూతద్దంలో పెట్టి వెతికినా కానరారు. అవినీతిపరులు పెచ్చరిల్లి పోతున్న అంబేద్కర్ కోనసీమలో ఏసీబీ ప్రాంతీయ కార్యాలయాన్ని అమలాపురంలో తెరవాలని ఏసీబీ అధికారుల సెల్ నెంబర్లు అందరికీ తెలిసేలా ప్రచారంలో ఉంచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

వ్యవస్థాపక దినోత్సవం

(1వ పేజీ తరువాయి)

స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో భీమారావు మాట్లాడుతూ ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించి 105 ఏళ్ళ ఏఐటీయూసీ ఉద్యమ పోరాట చరిత్ర వివరించా లన్నారు. 1920 అక్టోబరు 31న లాలాలజపతిరాయ్ అధ్యక్షుడుగా ముంబై నగరంలో దేశంలోనే తొలి కేంద్ర కార్మిక సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భవించిందన్నారు. లోకమాన్య బాలగంగాధరతిలక్, చిత్తరంజన్ దాస్, మోతీలాల్ నెహ్రు లాంటి యోధానుయోధులెందరో ఏఐటీయూసీ ఆవిర్భా వంలో కీలకపాత్ర నిర్వహించి కార్మిక హక్కుల సాధనకు ఉద్యమించా రన్నారు. 1926 భారత కార్మిక చట్టం సాధించడం ద్వారా కార్మికులు యూనియన్ పెట్టుకునే చట్టబద్ధమైన హక్కు,1948 కనీస వేతనాల చట్టం, 8 గంటల పని,1947లో పారిశ్రామిక వివాదాల చట్టం,సమ్మె హక్కు చట్టం లాంటి ఎన్నో ముఖ్యమైన కార్మిక చట్టాలు ఏఐటీయూసీ నిర్విరామ పోరాటాల ఫలితంగానే సాధించుకున్నట్లు తెలిపారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 36 కార్మిక చట్టాలను కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా రద్దు చేసి కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తూ 4 లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. 8 గంటల పనికి తిలోదకాలిస్తూ 12 గంటల పని తెస్తున్నదన్నారు. ఏఐటీయూసీ ఉద్యమ పోరా టాల స్ఫూర్తితో కార్మిక హక్కులు,చట్టాల పరిరక్షణకు ఉద్యమించాలన్నారు. స్పిన్నింగ్ మిల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దాకే మసలయ్య, గరగ శ్రీనివాస్, నెక్కంటి యదుకృష్ణ, కదలి వెంకటేశ్వరరావు, సుంకవల్లి శ్రీరామారావు, మన్నే రమేష్, సుంకవల్లి సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు

(1వ పేజీ తరువాయి)

తాగునీటి సదుపాయాలు, రోగుల కోసం వేచివుండే చోట్ల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలన్నారు. ప్రజల ఆరోగ్యమే పరమావధిగా వైద్య సేవలు అందించే క్రమంలో ప్రతి వైద్యుడు ప్రజల కోసం పనిచేస్తున్నామనే భావనతో బాధ్యతగా విధులను నిర్వహించాలన్నారు. జీజీహెచ్‌లో క్యాన్సర్ అనుబంధ వైద్య సేవల విభాగంలో అంకాలజీ విభాగం ద్వారా రోగులకు సమగ్ర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ విభాగంలో ప్రత్యేక స్పెషలిస్ట్ వైద్యులు రోగులకు క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స, కౌన్సెలింగ్, ఫాలో-అప్ సేవలు అందిస్తున్నారు. ప్రజలకు ఈ సేవల గురించి అవగాహన కల్పించడం, అవసరమైన వ్యక్తులు సత్వరమే ఈ సౌకర్యాన్ని పొందేలా చేయడం ముఖ్యమని కలెక్టర్ సూచించారు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో మొత్తం 484 పోస్టులు మంజూరై, 326 పోస్టులు భర్తీ కాగా, 158 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఖాళీగా ఉన్న పారామెడికల్ సిబ్బంది, టెక్నీషియన్ పోస్టులను నవంబర్ మొదటి వారంలో నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఇప్పటికే పూర్తయిన ఎంసిహెచ్, కంటి, మైక్రో బయాలజీ విభాగాల భవన విస్తరణలలో నాణ్యమైన సేవలు అందించాలన్నారు. 50 పడకలతో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ బ్లాక్ పనులు 75 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని, సమాంతరంగా అవసరమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్చురీ విభాగంలో ప్రస్తుతం ఫ్రీజర్లు లేని కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని, మార్చురీ సమీపంలో టాయిలెట్లు కూడా నిర్మించాలని కలెక్టర్ సూచించారు. పీడియాట్రిక్స్ విభాగంలోని ఎస్.ఎన్.సీ.యూ లో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లను నియమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పల్మనాలజిస్టును జీజీహెచ్‌కి డిప్యూట్ చేయాలని డీఎంహెచ్ఓకి సూచించారు. డెర్మటాలజీ విభాగంలో ఓపీ సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పీజీ స్పెషలిస్టు త్వరిత గతిన నియామకం చేయాలని ఆదేశించారు. బ్లడ్ బ్యాంకు ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో పనిచేస్తూ, రక్త నిల్వలు సమృద్ధిగా ఉండేలా చర్యలలో భాగంగా విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో ప్రతి విభాగం తమ సిబ్బంది వివరాలు, వైద్య పరికరాలు, మౌలిక వసతుల కల్పన, అవసరమైన మందులు తదితర అంశాలపై నివేదికలు సమర్పిస్తే వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహానికి హెడ్ కానిస్టేబుల్ అంత్యక్రియలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం మండలం ఎల్ అగ్రహారం గ్రామ పరిధి హైవేపై ఆదివారం గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వ్యక్తి మృతి చెందాడు. ఐదు రోజులుగా అతని కుటుంబ సభ్యుల వివరాలు తెలియక పోవడంతో తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్‌లో గురువారం పోస్టుమార్టం నిర్వహించారు.

పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్‌కి చెందిన హెడ్ కానిస్టేబుల్ యల్లా శ్రీనివాస్ గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి, మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గుర్తుతెలియని మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యల్లా శ్రీనివాస్‌ను పలువురు అభినందిస్తున్నారు.

దేవాదాయ భూముల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : దేవాదాయ భూముల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కొయ్యలగూడెం మదన గోపాలస్వామి ఆలయ కార్యదర్శి లక్ష్మి తెలిపారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 468లో 96 సెంట్లు దేవాదాయ శాఖ

భూమి నిరుపయోగంగా ఉండడంతో, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల రెవెన్యూ సర్వేయర్ అధికారులతో కలసి సర్వే నిర్వహించారు. ఈ భూమిలో వాణిజ్య సముదాయానికి సంబంధించిన దుకాణాలు, షాపింగ్ మాల్‌కు ఇతర ప్రజా అవసరతలకై ఉపయోగపడే విధంగా దేవాదాయ శాఖ ద్వారా లీజుకు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కొయ్యలగూడెం నుండి గోపాలపురం వెళ్లే రహదారిలో ఎస్సార్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న సుమారు రెండు ఎకరాల దేవాదాయ భూమి నిరుపయోగంగా ఉంటుందని, ఆ భూమిలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ మండపం, డిగ్రీ కళాశాల కానీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ భూమి నిరుపయోగంగా ఉండడంతో ఆ భూమి ఆక్రమణలకు గురవుతున్నది. ఈ భూమి ఆక్రమణలకు గురికాకుండా అభివృద్ధి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విలువలతో కూడిన విద్యను బోధించాలి

విశాలాంధ్ర-లింగపాలెం: సమాజంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులలో విలువలతో కూడిన విద్య విద్యార్థులకు నేర్పించాలని స్టేట్ రిసోర్స్ పర్సన్ సొంగ నాగేశ్వరరావు అన్నారు. డీఎస్సీ ద్వారా నూతనంగా ఉపాధ్యాయులుగా నియమితులైన వారికి ఇచ్చిన శిక్షణపై ఈయన తన అభిప్రాయాలను వెలిబుచ్చారు. గతంలో ఉపాధ్యాయులుగా నియమితులైన వారికి ఇటువంటి శిక్షణ ఇవ్వలేదని ఈసారి ప్రభుత్వం మంచి

లక్ష్యంతో ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించినట్టు తెలిపారు. కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయు లపై బాధ్యతలు ఎక్కువగా ఉన్నాయని వీటిని సమర్థవంతంగా నిర్వర్తించి విద్యార్థులను ఉన్నతమైన స్థానంలో ఉంచేందుకు వినియోగించాలని అన్నారు. విద్య అనేది ఉద్యోగం కోసమే కాదని విజ్ఞానం, నైపుణ్యత పెంపొందించడానికి దోహదపడాలని దీనివల్ల సమాజానికి మంచి పౌరులు తయారవుతారని అన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో వాహన ధరలు తగ్గుదల

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ తగ్గింపుతో ఆటోమొబైల్ రంగంలో ప్రజలకు చేకూరిన ప్రయోజనాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. రవాణా, వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం భీమవరం లూథరన్ హైస్కూల్ గ్రౌండ్ నుండి వాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, స్వయంగా తానే స్కూటీ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాహన ర్యాలీ ద్వారా జీఎస్టీ తగ్గింపుతో సామాన్య ప్రజలకు కలిగే ప్రయోజనాలను అందరికీ అర్థమయ్యేలా అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఆటో మొబైల్ రంగంలో జీఎస్టీ తగ్గింపు ధరలపై ప్రజలకు అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. 350 సీసీ బైక్, అంతకంటే తక్కువ ఉన్న ప్రతి బైక్ మీద జీఎస్టీ బాగా రేటు తగ్గిందని, దీని వల్ల సామాన్య వినియోగదారులు సైతం బైకులు కొనుగోలు చేయడానికి చక్కటి అవకాశం లభించిందని పేర్కొన్నారు. ర్యాలీలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి శైలజశ్రీ, జిల్లా రవాణా అధికారి కే.ఎస్.ఎం.వి కృష్ణారావు, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కొప్పర్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యంతో ప్రజల దోపిడి

విశాలాంధ్ర -నరసాపురం : నకిలీ మద్యం తయారు చేస్తున్న వారిని చట్టపరంగా శిక్షించాలని వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ఆధ్వర్యంలో నారా వారి నకిలీ మద్యంపై నిరసన ప్రదర్శన గురువారం నిర్వహించారు. నరసాపురం వైఎస్ ఆర్ సీపీ కార్యాలయం నుంచి ఎక్సైజ్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం సీఐ రాంబాబుకు వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి నాయకులు సిండికేట్‌గా మారి ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యం తో పట్టుకున్న వారిని నేటికీ అరెస్టు చేయకపోవడం దారుణం అన్నారు. వీధి వీధికి బెల్టు షాపులు తీసుకువచ్చి నకిలీ మద్యంతో ప్రజల ఆరోగ్యాలను నాశనం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యంను ప్రోత్సహిస్తున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పురపాలక ఛైర్‌పర్సన్ బి. శ్రీ వెంకట రమణ, కామన నాగిని, దొంగ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆహార దినోత్సవం

విశాలాంధ్ర - వేలేరుపాడు : ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలను మండలంలో ఆదివాసి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈనెల ఐదు నుండి 16 వరకు 12 రోజుల పాటు ఆహార దినోత్సవ వేడుకలను పలుచోట్ల ఆ సంఘం జరిపింది. ఈ సందర్భంగా గురువారం వెలుగు కార్యాలయం, పూచిరాల కాలనీలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకున్నప్పుడే మనిషి సంతోషమైన జీవితాన్ని గడపగలుగుతారన్నారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ పద్ధతిలో పంటలు పండించిన నాడు అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా సంఘం నాయకురాలు మడకం, సునీత, పీసా సెక్రటరీ కాక, విజయ్, కనక, గాంధీ, శ్రీను, అలేఖ్య, మంగ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు విడుదల చేసేంతవరకు విధులు బహిష్కరిస్తాం

పారిశుద్ధ్య కార్మికుల హుకుం

విశాలాంధ్ర -జంగారెడ్డిగూడెం: బకాయి పడ్డ నాలుగు నెలల వేతనాలు విడుదల చేసేంతవరకు విధులు బహిష్కరిస్తామని జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కార్మికులు ఆందోళన చేపట్టారు. జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నాల్గవ రోజు గురువారం జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ ఎదుట ధర్నా నిర్వహించి విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవాధ్యక్షులు జంపన వెంకటరమణరాజు, ఏఐటియుసి మండల కార్యదర్శి కుంచె వసంతరావు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్స్‌కు గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, దీంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్స్‌కు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన కాంట్రాక్ట్ ఏజెన్సీని తొలగించి ప్రభుత్వమే ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వేముల రాజు, మేరీ, దయామణి, ప్రభావతి, సీత, కృష్ణవేణి, జె.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు బకాయిలు చెల్లించకపోతే చర్యలు

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హెచ్చరిక

విశాలాంధ్ర -లింగపాలెం/చింతలపూడి: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొంది బకాయిలు ఉన్నవారు వెంటనే రుణాలు చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి తెలిపారు. బకాయిలు ఉన్న లబ్ధిదారులతో గురువారం ఆయన లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో, చింతలపూడి మండలంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. రుణాలు తీసుకున్న లబ్ధిదారులు బకాయిలు చెల్లిస్తేనే తిరిగి కొత్త వారికి రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం కార్పొరేషన్ పనిచేస్తుందని దీనిని సద్వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో 2016 నుంచి 2019 సంవత్సర కాలం వరకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 581 మంది రుణాలు పొందారని తెలిపారు. వీటికి సంబంధించి రూ.15 కోట్లు బకాయిలు ఉన్నాయని ప్రతి నెల రూ.63.46 లక్షలు జమ కావాల్సి ఉందని అన్నారు. ఎన్.ఎస్.కే.ఎఫ్. డి.సి పథకంలో 101 మంది రుణాలు తీసుకున్నారని ఈ పథకంలో తీసుకున్న రుణాలలో రూ.2.46 కోట్లు బకాయిలు ఉన్నాయని వీటిలో ప్రతినెల రూ.10.24 లక్షలు బకాయిలు రావాల్సి ఉందని అన్నారు.బకాయిలు వసూళ్లకు కార్యాచరణ చేపట్టి వసూళ్లు చేస్తున్నామని తెలిపారు.

చింతలపూడి మండలంలో 13 కార్లకి 83 లక్షలు 16 వేల రూపాయలు బకాయిలు పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. సెల్ఫ్ ఎంప్లాయి స్కీమ్ కింద 38 మందికి ఇచ్చారని, 51 లక్షల 98 వేల రూపాయలు పెండింగ్లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఊట సముద్రంలో పోలీసుల 'పల్లె నిద్ర'

విశాలాంధ్ర -చింతలపూడి: చింతలపూడి మండలం ఊట సముద్రం గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో 'పల్లె నిద్ర' కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులకు సైబర్, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జంగారెడ్డి గూడెం డీఎస్పీ యు. రవిచంద్ర ఆదేశాల మేరకు, చింతలపూడి ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్ చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి మండలం ఊట సముద్రం గ్రామంలో బుధవారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాలలో ప్రజలు ఎటువంటి గొడవలు లేకుండా సామరస్యంగా ప్రజా జీవితాన్ని కొనసాగించాలని కోరారు. చిన్న చిన్న సమస్యలను గ్రామస్థాయిలోనే వెంటనే పరిష్కరించుకోవాలని, పరిష్కారానికి అనువుగా లేని తీవ్రమైన విషయాలను పోలీస్ వారి దృష్టికి తీసుకువస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక శాంతినగర్ నుండి గురువారం జిల్లా ట్రాన్స్ పోర్ట్ కార్యాలయ ఆధ్వర్యంలో పోలీసు పెట్రోల్ బంకునుండి పాత బస్టాండు వరకు ఆటోలు, మాక్సీ క్యాబ్‌లు, మోటారు క్యాబ్‌లు, చిన్న కార్లుతో ర్యాలీని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ లు జెండా ఊపి, ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో నిరుపేద, మధ్యతరగతి, ధనిక కుటుంబాలతో సహా అందరికీ ఎంతో మేలు కలిగిందని అన్నారు.అందరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో జిల్లా, పట్టణాల నుండి గ్రామాల వరకు ప్రతిరోజు ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఆర్థిక మాంద్యం నెలకొన్న తరుణంలో జీఎస్టీ నాలుగు స్లాబులను రెండుకు కుదించి, కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించడం, కొన్నింటిపై రద్దుచేశామని తెలిపారు. ముఖ్యంగా కిరాణా సామాగ్రిపై గతంలో 18 శాతం,12 శాతం, 5 శాతం జీఎస్టీ ఉండేదని, ఇప్పుడు కొన్నింటిపై 5శాతం, కొన్నింటిపై జీరో శాతం చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను మొట్టమొదటి సరిగా మద్దతు తెల్పిన ఘనత రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమేనని అన్నారు. దీనివలన ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో ఉప రవాణా కమిషనరు షేక్ కరీం, వాణిజ్య పన్నుల శాఖ జాయింటు కమిషనరు నాగార్జునరావు, ఏలూరు నగరపాలక కమిషనరు ఎ.భానుప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనరు జి.నాగేశ్వరరావు,వివిధ శాఖలు అధికారులు, ఆటోలు, మాక్సీ క్యాబ్‌లు,మోటారు క్యాబ్‌లు, చిన్న కార్లు డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

అరుణ్‌బాబు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-లింగపాలెం: రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అరుణ్ బాబును లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్, మిత్రదీప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్.సందీప్ మర్యాదపూర్వ కంగా కలిశారు. అరుణ్‌బాబు ఏలూరు జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలను పొందారని సందీప్ అన్నారు. ప్రభుత్వం అరుణ్ బాబు సేవలను గుర్తించి గృహ నిర్మాణశాఖ కమిషనర్‌గా నియమించటం అభినందనీయమని పేర్కొన్నారు. కరోనా సమయంలో అరుణ్ బాబు జిల్లా ప్రజలకు భరోసానిస్తూ విధులు నిర్వర్తించారని ఈయన ఏ బాధ్యతలు స్వీకరించినా ప్రజలకు న్యాయం చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈవో

విశాలాంధ్ర-పాలకోడేరు : పాలకోడేరు మండలం వేంద్ర ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి -2 శ్రీహరి ఆనంద ప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఈ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారని, ఆ ఫలితాల వెనుక ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల కఠోర శ్రమ దాగి ఉన్నాయన్నారు. ఈ సంవత్సరం కూడా గత ఫలితాల కన్న మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులు ఇష్టపడి, కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జి.వి. వి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎం. వెంకటరమణ, జె. శ్రీనివాసు, పంపన సాయిబాబు, పి. ఫణిరాజేష్, వరలక్ష్మి, ఏసుబాబు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర -భీమవరం: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)పై జిల్లా పరిధిలో తరచుగా ప్రచురించబడుతున్న శీర్షికలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మెప్మా ఇన్‌ఛార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.హెప్సిబా ఆదేశించారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల బ్యాంక్ రుణాలు, చెల్లింపులు, లింకేజ్ జీవనోపాధులు తదితర అంశాలపై సమస్యలను ఎంక్వయిరీ ద్వారా పరిష్కరించినప్పటికి మళ్ళీ ఉద్దేశ పూర్వకంగా తెరపైకి తీసుకురావటం వంటి నిరాధారమైన సంఘటనలు డిపార్టెంట్‌కు ఇబ్బందికరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని మెప్మా సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉత్పన్నమైన సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

పోలీసుల అదుపులో బైక్‌ల చోరీ నిందితులు

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం రూరల్ సర్కిల్ పరిధిలో మోటర్ బైక్ లు కాజేసిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని, రెండు లక్షల 75 వేల విలువగల ఐదు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సిఐ రవి కుమార్ తెలిపారు. గురువారం రూరల్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. రావిపాడులో బైక్ దొంగతనం జరిగిందంటూ

వచ్చిన ఫిర్యాదు మేరకు పెంటపాడు ఎస్సై కె. సి హెచ్.స్వామి దర్యాప్తు చేయగా చిలకంపాడు లాకుల సమీపంలో అనుమానంగా తిరుగుతున్న ముగ్గురిని పట్టుకుని విచారించగా వారు ఐదు బైకులు దొంగతనం చేయడంతో పాటు, గుడిలో హుండీని కూడా కొల్లగొట్టినట్టు చెప్పారు. నిందితులు ముగ్గురిలో ఒకరు మైనర్ కావడంతో అతనిని జువైనల్ కోర్టుకు పంపి, మిగిలిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులు తణుకుకు చెందిన ర్యాలీ లోకేష్, మానుపాటి దుర్గాప్రసాదు లుగా గుర్తించినట్లు తెలిపారు. కేసు ఛేదించిన పెంటపాడు ఎస్ఐను, అతనికి సహకరించిన కానిస్టేబుల్స్ అనిల్ కుమార్, మోహన్, నవీన్, హోంగార్డ్ వెంకటేశ్వరరావును రూరల్ సీఐ రవికుమార్ అభినందించారు.

మీడియాపై జరుగుతున్న దాడులకు నేడు నిరసన

విశాలాంధ్ర- భీమవరం టౌన్: రాష్ట్రంలో మీడియాపై జరుగుతున్న దాడులను ఖండించాలని ఏపీయూడబ్ల్యూజే భీమవరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సాయిబాబా తెలిపారు, శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరగబోయే నిరసన కార్యక్రమానికి మీడియా మిత్రులు అందరూ పాల్గొని, ఇటీవల కాలంలో సాక్షి

కార్యాలయం పై పోలీస్ దాడులకు నిరసనగా భీమవరం డిఎస్పీ కార్యాలయం వద్ద శుక్రవారం జరగబోయే నిరసన కార్యక్రమానికి మీడియా మిత్రులందరూ పాల్గొనాలని తెలిపారు.

వ్యాయామంతో ఆరోగ్య పరిరక్షణ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వ్యాయామంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. స్థానిక రోటరీ క్లబ్ కల్పవృక్ష వృద్ధాశ్రమంలో వృద్ధులకు ప్రత్యేకంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాదేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యాయామ

పరికరాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల మానసిక ఉల్లాసానికి పరికరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వ్యాయామం చేయడం వలన ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పలు సూచనలను వృద్ధులకు సూచించి, వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి, మామిడి మొక్కను నాటారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహానికి విద్యార్థుల సౌకర్యార్థం ఐదు సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ శర్మ, రామచంద్రరావు, దారం సత్తిరాజు, పోడి పిండి సుబ్రహ్మణ్యం, గిద్దె మోహన్ రావు, మజ్జి సూరిబాబు, బోనగిరి పాపారావు, యాతం సత్యనారాయణ, మాదేటి అప్పలరాజు, మాటూరి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు ఈనెలాఖరులోగా పూర్తి చేయాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా చేపట్టవలసిన టాయిలెట్స్ నిర్మాణాలను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు,(గ్రామ/వార్డు సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, టాయిలెట్లు, త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పనలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, గురుకుల వసతి గృహాలలో త్రాగునీటిని పరీక్షించి, కలుషిత నీరు సరఫరా అయ్యే చోట ఆర్.ఓ., ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, మంజూరైన టాయిలెట్లను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 52 ప్రభుత్వ వసతి గృహాలకు మరమ్మతు పనులు చేపట్టేందుకు 5. 73 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. వాటిని కూడా నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. పూర్తిచేసిన పనులకు సంబంధించిన బిల్లులను చెల్లింపుల కోసం ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. సచివాలయాల వద్ద నిర్మించే కమ్యూనిటీ టాయిలెట్ కాంప్లెక్స్‌లను వెంటనే పూర్తిచేయాలన్నారు. వసతి గృహాలలో దోమల సమస్య పరిష్కారానికి దోమతెరలు అందించాలన్నారు.

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రా లలో 390 టాయిలెట్లు మంజూరు కాగా, వాటిలో 313 టాయిలెట్లు పూర్తిచేశారని, మిగిలినవి ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన ద్వారకా తిరుమలలో పారిశుద్ధ్య పరిస్థితులు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ద్వారకాతిరుమల గ్రామంలో పర్యాటకుల ఉపయోగార్థం పబ్లిక్ ప్రదేశాలలో అవసరమైన టాయిలెట్ల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ఎస్ఈ త్రినాధబాబు, ఐసిడిఎస్ పీడీ శారద, సిపిఒ వాసుదేవరావు, సమగ్రశిక్ష ఏపిసి పంకజ్ కుమార్, పర్యాటకాభివృద్ధి అధికారి పట్టాభి రామయ్య, వివిధ శాఖ అధికారులు, ప్రభుత్వులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గిన రేట్లు కరపత్రాల విడుదల

విశాలాంధ్ర- ఉంగుటూరు: జీఎస్టీ 2.0 సంస్కరణల అమలు ద్వారా సామాన్య ప్రజలపై ఆర్థికభారం తగ్గనుందని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. గురువారం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పించేందుకు నారాయణపురం నుండి ఉంగుటూరు వరకు రవాణ శాఖ వారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ... జీఎస్టీ 2.0 సంస్కరణలకు సంబంధించిన కరపత్రాలను ప్రదర్శిస్తూ జీఎస్టీ 2.0 అమలు ద్వారా సామాన్యులు పొందే లబ్ధిని, ఏఏ వస్తువులు, సేవల ధరలలో ఎంత మేరకు శాతం స్లాబ్ రేట్లు తగ్గాయనేది వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, ఉంగుటూరు ఎంపీడీవో జీఆర్ మనోజ్, ఉంగుటూరు, చేబ్రోలు, నారాయణపురం గ్రామ సర్పంచులు బందారు సింధు మధుబాబు, రాందే లక్ష్మీ సునీత రాజారావు, దిడ్ల అలకనంద శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జీఎస్టీపై ప్రచారం

విశాలాంధ్ర -భీమవరం: పట్టణంలోని 18, 19వ వార్డుల్లో టిడిపి శ్రేణులు జిఎస్టిపై డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా గతంలో ఉన్న జిఎస్టి పన్నులను తగ్గిస్తూ రెండు స్లాబులుగా కుదించడంతో చిన్న కార్లు, మోటార్ బైకులు,ఏసీలు, ఫ్రిజ్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు భారీగా తగ్గడంతో సామాన్య ప్రజలకు లబ్ధి చేకూరడంతో కొనుగోళ్లు పెరిగాయన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటె పార్థసారథి మాట్లాడుతూ జీఎస్టీ పన్నులు 18 మరియు 5 శాతానికి కుదించడం వల్ల రైతులు సామాన్య ప్రజలు తమకు కావలసిన వస్తువులను ఉత్సాహంగా కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ టిడిపి అధిష్టానం పిలుపుమేరకు భీమవరం పట్టణంలోని 39 వార్డులలో జిఎస్టి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జీఎస్టీ పన్నుల వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండి షబీనా, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం : పెండింగ్ జీతాలు విడుదల చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని పారిశుద్ధ్య కార్మికులు తలపెట్టిన నిరసన ధర్నా గురువారానికి 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బుట్టాయిగూడెంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు హాస్పిటల్ ముందు

మెట్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలలుగా జీతభత్యాలు లేకుండా విధులు నిర్వహిస్తూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా రాత్రింబవళ్లు నిరంతర సేవలు అందించమని వారు తెలిపారు. తమకు రావలసిన వేతనాలు ఇవ్వకుండా తమతో గొడ్డు చాకిరి చేయించి కాంట్రాక్టర్లు ఇప్పుడు ముఖం చాటేసారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీతాలు తమకు ఎవరిస్తారో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నట్లు వారు ఆవేదన చెందుతున్నారు. తమ సమస్యపై అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవచూపి జీతాలు మంజూరయ్యేలా కృషి చేయాలని వారు కోరుతున్నారు.

రాంప్రసాద్‌కు సర్వేపల్లి అవార్డు

విశాలాంధ్ర -భీమవరం: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు తమ అధ్యాపకునికి రావడం అభినందనీయమని డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గాదిరాజు బాబు, ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగ రాజు

అన్నారు. కళాశాల ఎఐడిఎస్ విభాగం హెడ్ కె. సూర్య రాంప్రసాద్ ఇటీవల సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్ నుంచి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో సూర్య రాంప్రసాద్‌ను అభినందన సత్కారం చేశారు. డాక్టర్ సర్వేపల్లి స్ఫూర్తితో అధ్యాపకులు మరింత మంది విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అంజన్ కుమార్, హెచ్ఓడిలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గించడం అన్ని వర్గాలకు వరం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : జీఎస్టీ తగ్గింపు అన్ని వర్గాల వారికి వరమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. జీలుగుమిల్లిలో గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ఆయన మోటార్ సైకిల్ పై ర్యాలీ చేశారు. స్థానిక జగదాంబ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జాతీయ రహదారి మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్లో జీఎస్టీ వ్యవస్థ దేశ ఆర్థిక అభివృద్ధికి కీలకం అన్నారు. ప్రజలు, వ్యాపారులు పన్ను చెల్లింపులో పారదర్శకత పాటించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలం మరింత పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తగ్గిన జీఎస్టీ ఫలాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణరాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

27న గోదావరి హారతి

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్‌డీవో రాణి సుస్మిత, తదితరులు

విశాలాంధ్ర – కొవ్వూరు : కొవ్వూరులో అక్టోబర్ 27వ తేదీన జరగనున్న గోదావరి హారతి కార్యక్రమం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత తెలిపారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గోదావరి హారతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరిగే గోదావరి హారతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

తాత్కాలిక లైసెన్స్‌లు జారీ

విశాలాంధ్ర – రాజమహేంద్రవరం రూరల్ : దీపావళి పండుగను పురస్కరించుకుని రాజమండ్రి నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 141, రూరల్ పరిధిలో 116 దీపావళి షాపుల ఏర్పాటుకు తాత్కాలిక లైసెన్స్‌లు జారీ చేశామని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ గురువారం తెలిపారు. ఆర్ట్స్ కళాశాల, సుబ్రమణ్య మైదానం, క్వారీ మార్కెట్, వి.ఎల్.పురం జంక్షన్ పరిధిలో షాపులు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. అలాగే 9 రూరల్ మండలాల్లో ఇప్పటి వరకు 116 లైసెన్సులు జారీ చేశామని వివరించారు. ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ మాట్లాడుతూ, లైసెన్సు పొందిన వారు తప్పనిసరిగా భద్రతా చర్యలను అమలు చేయాలని, ప్రతి షాపు అగ్ని ప్రమాద నిరోధక పరికరాలతో సజ్జంగా ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించేందుకు తగినంత నీరు తప్పనిసరిగా ఉంచాలని ఆదేశించారు.

ఉత్తమ ఉపాధ్యాయిని శ్రీవల్లికి ఘన సన్మానం

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : స్థానిక శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో (ఎస్.కె.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల) సంస్కృత శాఖ అధ్యక్షురాలిగా పనిచేస్తున్న డాక్టర్ ప్రభల శ్రీవల్లిని రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. శ్రీవల్లికి ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుచేతుల మీదుగా అందుకున్నారు. ఈ నేపధ్యంలో కళాశాలలో జరిగిన ఫౌండేషన్ వేడుకలలో భాగంగా శ్రీవల్లి, భాస్కర రాజేష్ దంపతులను స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాఘవకుమారి, శ్రీవల్లి తల్లిదండ్రులు డా. ప్రభల సుబ్రహ్మణ్య శర్మ, సత్యవతి దంపతులు ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఫౌండేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : స్థానిక శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో (ఎస్.కె.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల) కళాశాల ఫౌండేషన్ డే మరియు ఫ్రెషర్స్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాఘవకుమారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ డి. సునీత గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, స్త్రీ విద్య, సమాజ సంస్కరణల కోసం కందుకూరి వీరేశలింగం చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. తమ ప్రభుత్వం మహిళల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను, రక్షక పోలీసు సదుపా యాలు విద్యార్థులకు ఎలా ఉపయోగపడతాయో వివరిస్తూనే . భద్రతకు సంబంధించిన రక్షక పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్‌ను కూడా ఆయన విద్యార్థి నులకు తెలిపారు. గౌరవ అతిథి డాక్టర్ డి. సునీత మాట్లాడుతూ, విద్యా ర్థులు క్రమశిక్షణతో, లక్ష్యం వైపు ఎలా పయనించాలో, ఉత్తమ విద్యను ఎలా అభ్యసించాలో దిశా నిర్దేశం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాఘ వకుమారి ఫ్రెషర్స్ డే ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ముఖ్యఅతిథి శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ , గౌరవ అతిథి డాక్టర్ డి. సునీత లకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాఘవకుమారి ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపికలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం, గత విద్యా సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు బహుమతుల ప్రదానం చేశారు.

పుష్కరాలకు మౌలిక సదుపాయాలపై దృష్టి

నగర కమిషనర్ రాహుల్ మీనా

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నగరపాలక సంస్థ తరపున విస్తృత ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాలకు దాదాపు 21 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వత మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలని సూచించారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, త్రాగునీరు, శానిటేషన్, గ్రీనరీ వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం అవసరమైన అభివృద్ధి పనుల జాబితాను తయారుచేసుకోవాలన్నారు. భక్తులు ఘాట్‌ల వద్దకు చేరుకున్నప్పటి నుంచి తిరిగి బయటకు వచ్చే వరకు ఎటువంటి ఆటం కాలు ఉండకూడదన్నారు. వచ్చే భక్తులకు సరిపడా వసతి సదుపాయాల కోసం పాఠశాలలు, కళ్యాణ మండపాలు, హోటళ్ళు, గెస్ట్ హౌస్ లు చూడాలన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, రెవెన్యూ అధికారులు సిహెచ్ శ్రీనివాస రావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, ఈఈ మదర్షా అలీ, ఏడిహెచ్ అనిత, సీఓసీ ఇంఛార్జి రవితేజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర – దేవరపల్లి : త్యాజంపూడి గ్రామపంచాయతీలో పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని సీపీఎం సీనియర్ సభ్యులు వారా కృష్ణారావు డిమాండ్ చేశారు . గురువారం స్థానిక సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సంతకాలు సేకరించి పం చాయతీ వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గా రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వార కృష్ణారావు మాట్లాడుతూ పంచాయతీలో తగినంత మంది పారిశుధ్య కార్మికులు లేరని, ప్రతిరోజు చెత్తను సేకరించకపోవడం వల్ల ఇళ్ల వద్దే పేరుకు పోతుందని తెలిపారు. తగినంతమంది పారిశుధ్య సిబ్బందిని నియమించాలని పని చేస్తున్న వారికి వేతన బకాయిలు చెల్లించాలని కోరారు. డ్రైన్లు పూడికతీత సరిగా తీయక పోవడం వల్ల మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తుందని ప్రజలు అనారోగ్యాల బారి నపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్య దర్శి ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. పంచాయతీ పాలకవర్గం స్పందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ భగత్ గట్టెం నాని నడిగట్ల రామారావు సిరిగి నీడి రమేష్ పాల్గొన్నారు.

పశువుల షెడ్ నిర్మాణంపై అవగాహన

విశాలాంధ్ర – దేవరపల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా "పశువుల షెడ్ నిర్మాణం లబ్ధిదారులకు అవగాహన సదస్సు" దేవరపల్లి మండలం దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయము నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశువుల షెడ్ నిర్మాణం కార్యక్రమములో భాగంగా గురువారం రైతులందరికి పశువుల షెడ్ నిర్మాణంపై, షెడ్లు కట్టే విధానములు, కొలతలు మరియు చెల్లింపు విధానములపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ కె.వి.కె. దుర్గారావు, ఎంపీడీవో సిహెచ్ నాగార్జునరావు ఉపాధి హామీ ఎపిఓ జి.శ్రీనివాసరావు, టిఏలు, సిబ్బంది పాల్గొన్నారు. దీనిలో భాగంగా మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ కె.వి.కె. దుర్గారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయిన ఈ షెడ్లు త్వరితగతిన పూర్తి చేసి, తద్వారా పాల ఉత్పత్తి పెంచి రాష్ట్రంలో మండలం ఆదర్శంగా ఉండాలని అన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు ఆర్థిక భరోసా

విశాలాంధ్ర – సీతానగరం: సీఎం సహాయ నిధి చెక్కులు ద్వారా పేదలకు ఆర్థిక బరోసా కలుగుతుంది అని జనసేన పార్టీ నా సేన నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. గురువారం మండలంలో ములకల్లంక, బొబ్బిల్లంక, ఉండేశ్వరపురం పురుషోత్తపట్నం గ్రామాల్లో సుమారు ఐదు లక్షల రూపాయల విలువ చేసే సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు బత్తుల వెంకట లక్ష్మి స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లా డుతూ రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫార్సు మేరకు లబ్ధిదారులకు చెక్కులు అందచేయడం జరిగిందని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు వైద్యం నిమిత్తం కుటుంబాలు ఆర్థికంగా నష్ట పోకుండా ఈ సీఎం సహాయ నిధి చెక్కులు అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు బెర్మ్ లేక రైతులకు ఇక్కట్లు

విశాలాంధ్ర – సీతానగరం: సీసీ రోడ్డుకు బెర్మ్ లేక రైతులకు తప్పని ఇక్కట్లు. మండలంలో రఘుదేవపురం గ్రామ పంచాయతీ నుంచి శుద్ధ మెట్ట మీదుగా కూనవరం చేరుకొనే సుమారు 3.2కిలోమీటర్ల రోడ్డు కూటమి ప్రభుత్వం సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. అయితే ఈ నిర్మాణం పూర్తి అయ్యి నెలలు గడుస్తున్న సీసీ రోడ్డుకు ఇరువైపులా బెర్మ్ వేయకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ రోడ్డుకు అనుకోని సుమారు రెండు వేల ఎకరాల ఖరీఫ్ సాగుగా వరి పంటను రైతులు సాగు చేసారు. అయితే ఇప్పుడు పంట చేతికొచ్చే సమయం కావడంతో రైతుల పొలాల్లోకి వెళ్లడానికి, పండిన పంటను తెచ్చుకోవడానికి రోడ్డుకు బెర్మ్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది రైతుల పంటలు చేతికొస్తాయని త్వరితగతిన రోడ్డుకు ఇరువైపుల బెర్మ్ నిర్మాణం చేసి రైతులకు ఇబ్బందులు కలగ కుండా చూడాలని రైతులు కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు, నాయకులు చర్యలు తీసుకొని రైతులకు పండిన పంట తెచ్చుకొనే విధంగా చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రీవెన్స్‌డేని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర – కడియం : జిల్లాలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యో గుల సమస్యల పరి ష్కారం నిమిత్తం ప్రతి నెల మూడో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో అన్ని శాఖల జిల్లా అధికారుల సమక్షంలో నిర్వహించబడుతున్న గ్రీవెన్స్‌డేను ఉద్యోగులందరూ సద్వినియోగపరచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్.ఎస్.విల్సన్ పాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీ శుక్రవారం 4గంటలకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్‌లో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం నిమిత్తం గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా ఉద్యో గులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర ఉద్యోగ సంబంధిత వ్యక్తిగత సమస్యలను రాతపూర్వకంగా సంబంధిత ఆధారాలు, ఋజువులతో సమర్పించాలని, అందుకు కావలసిన సహాయ, సహకారాలను తమ సంఘ నాయకులు అందిస్తారని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కార్యదర్శి విల్సన్ పాల్ పిలుపునిచ్చారు.

నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు యాప్

విశాలాంధ్ర– కొవ్వూరు : కల్తీ మద్యాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం సురక్ష ఏపీ ఎక్సైజ్ యాప్ ను తీసుకొ చ్చిందని కొవ్వూరు ఎక్సైజ్ సీఐ జి.సత్య నారాయణ తెలిపారు. సీఐ సత్యనారా యణ గురువారం విలేకరులతో మాట్లా డుతూ మద్యం సీసాపై ఉన్న బార్ కోడ్ ను స్కాన్ చేస్తే చాలు దాని హీల్ కోడ్ బ్రాండ్ పేరు సీసా పరిమాణం బ్రాంచ్ ఐడి ఎమ్మార్పీ తయారైన తేదీ తదితర సమగ్ర వివరాలు క్షణంలో వస్తాయని ఈయాప్‌లో బార్ కోడ్ స్కాన్ చేసినప్పుడు ఎర్రర్ వస్తే అది నకిలీమద్యం అని అనుమానించవచ్చని ఆయన తెలిపారు.

వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషి

- బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : వాడపల్లి దివ్య క్షేత్రం కొత్తపేట నియోజకవర్గంలో ఉండడం మనం దరికీ గర్వకారణం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. తిరుమల తరహాలోనే వాడపల్లి బ్రహ్మోత్సవాలు, వాహన సేవలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆయనకు మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి అత్యంత ప్రీతి పాత్రమైన తిరుప్పావడ సేవలో పాల్గొన్నారు. దేవస్థానం నూతనంగా తీసుకువచ్చిన కళ్యాణం లడ్డూను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. రూ.100విలువతో 450 గ్రాముల బరువుతో ఈ మహా లడ్డు నేటి నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రసాద్ స్కీం, ఓఎన్‌జిసి, రుడా మొదలైన వాటి నుంచి నిధులు సేకరించి వాడపల్లిని ఒక గొప్ప దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తిరుమల తరహాలోనే వాడపల్లిలో అన్ని రకాల వాహన సేవలతో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని 90 టాయిలెట్లు ఏర్పాటు, పార్కింగ్ సౌకర్యం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శానిటేషన్ ఏ ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామన్నారు. మరీ ముఖ్యంగా తాగునీరు, అన్న ప్రసాదం ఏర్పాట్లు జరిగాయన్నారు. స్వామివారి దర్శనానికి గతంలో గంటలు కొద్ది సమయం పట్టిదని ప్రస్తుతం ఒక గంట వ్యవధిలోనే అన్ని రకాల దర్శనాలు పూర్త య్యేలా చూస్తున్నామన్నారు. ఈ ఆలయ అభివృద్ధిని మొదటి ప్రాధాన్యతగా భావిస్తున్నామన్నారు.

ఉషు రాష్ట్ర స్థాయి పోటీల్లో బొబ్బర్లంక విద్యార్థిని సత్తా

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో బొబ్బర్లంక గ్రామానికి చెందిన ఆకుమూరి రాజేశ్వరి రాజమండ్రి ఎస్‌కెవిటి స్కూల్ లో అక్టోబర్ 13, 14 తేదీలలో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి ఉషు ఛాంపియన్‌షిప్ (స్కూల్ గేమ్స్) లో బొబ్బరలంక గ్రామానికి చెందిన ఆకుమూరి రాజేశ్వరి (48 కిలోల విభాగం) ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. అండర్-19 బాలికల విభాగంలో ఆమె స్వర్ణ పతకం సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ విజయంతో ఆమె ఈ నెల 26 నుండి 30వ తేదీ వరకు మణిపూర్‌లో జరగనున్న అండర్-19 జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఉషు ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు, గురువులు రాజేశ్వరిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు.

కోటి సంతకాల సేకరణకే రచ్చబండ

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : పేద వర్గాల పిల్లలకు వైద్య విద్య చేరువ చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రధాన ఉద్దేశ్యమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా స్థానిక నేమం గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్య కళాశాలల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ప్రధాన ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృఢ సంకల్పంతో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలను చంద్రబాబు తన బినామీలకు కట్టబెట్టేలా ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వైద్య కళాశాలలపై ప్రజాభిప్రాయాన్ని కోటి సంతకాల రూపంలో సేకరించి గవర్నర్కు అందచేసి ప్రైవేటీకరణను అడ్డుకోవాలని జగన్మోహన్ రెడ్డి కృషిచేస్తున్నారని అన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీలో ఒక్క మెడికల్ కళాశాల కూడా తీసుకురాలేకపోయారని, జగన్ ఐదేళ్లల్ రెండేళ్లు కోవిడ్తో గడిచిపోయినా మిగిలిన మూడేళ్ల కాలంలో 17 కళాశాలల ఏర్పాటుకు సంకల్పించి 5 కళాశాలలు పూర్తిచేశారన్నారు. ఆరోగ్యానికి జగన్ ఎంతో ప్రాధాన్యతనిచ్చారని, ఆరోగ్యశ్రీని రూ.25 లక్షలకు పెంచారని, ఉద్దానంలో తాగునీరు సరిగాలేక కిడ్నీలు పాడైపోతుంటే కిడ్నీ సెంటర్ను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఏది చూసినా నకిలీ అని భయమేసే పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. విద్య, వైద్యాన్ని భ్రష్టు పట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లో పెట్టిన కారణంగా ఆరోగ్యశ్రీ మూతపడిపోయి ప్రజలు ఉచిత వైద్యం కోసం అర్రులు చాచాల్సిన దుస్థితి ఏపీలో నెలకొందని విమర్శించారు. రచ్చబండ కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి మొదటి సంతకంగా మాజీ మంత్రి కురసాల కన్నబాబు చేశారు. స్థానిక గ్రామ ప్రజలు మహిళలచే సంతకాలు పెట్టించారు.

నిబద్ధతనేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎన్నో ఏళ్లుగా సెజ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపిన నిబద్ధత కలిగిన నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాకినాడ సెజ్ పరిధిలోని 2,186 ఎకరాల భూములను 1,551 రైతులకు రిజిస్ట్రేషన్ రుసుం, స్టాంప్ డ్యూటీలను మినహాయించి తిరిగి రిజిస్ట్రేషన్ చేస్తున్న ఘనత పవన్ కళ్యాణ్‌కు దక్కిందన్నారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి త్రికరణ శుద్ధిగా పనిచేస్తున్న గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. తనకు నెలనెలా వచ్చే గౌరవ వేతనాన్ని నియోజకవర్గంలో 42 మంది అనాథ పిల్లలకు ప్రతినెల రూ. 5 వేలు చొప్పున వారి ఇంటి వద్ద అందజేస్తున్నారన్నారు. ఉప్పాడ తీర ప్రాంతంలో కోత నివారణకు రూ.323 కోట్ల వ్యయంతో శాశ్వత ప్రాతిపదికన రక్షణ గోడ నిర్మాణం చేపట్టనున్నారని తెలిపారు. ఏడాది కాలంలో నియోజకవర్గంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేశారన్నారు. తన సొంత నిధులతో ఇటీవల పండుగలకు పెద్ద ఎత్తున నూతన వస్త్రాలను పవన్ కళ్యాణ్ అందజేశారన్నారు. పిఠాపురం ఎమ్మెల్యేగా తన మార్కు పాలనను పవన్ కళ్యాణ్ చూపెడుతున్నారని అడబాల తెలిపారు.

కష్టపడి పనిచేసిన వారందరికీ పార్టీలో గుర్తింపు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : వివిధ హోదాలలో నియమింపబడిన వారందరూ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అందరూ కష్టపడి పనిచేయాలని పనిచేసిన వారందరికీ తగు గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి కాకినాడ రూరల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక రూరల్ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి స్టేట్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి కరీం భాషాతో పాటు, నూతనంగా ఎన్నుకోబడిన నియోజకవర్గం ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు నాజ్ వల్లి రూరల్ కమిటీలలో పలు హోదాలో నియమింపబడిన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కురసాల కన్నబాబు, జిల్లా ఇన్చార్జి దాడిశెట్టి రాజాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ మైనార్టీ సోదరులకు ఎప్పుడు జగన్మోహన్ రెడ్డి తోడ్పాటును అందిస్తారని చెప్పారు.ఏ ఇబ్బంది వచ్చినా తమకు తెలియచేయాలని నేను ఇప్పుడు మీ వెంట ఉంటానని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్‌లు ఎండి చాంద్ భాషా, ఎండి కాజా మోహిద్దీన్, జనరల్ సెక్రెటరీ సయ్యద్ జహీరుద్దీన్ గౌస్, ఎండి కరీముల్లా, షేక్ అమీన్, షేక్ నాగూర్ సాహెబ్, ఎండి ఇస్మాయిల్, ఎండి యూసుఫ్ భాష, ఎండి అబ్దుల్ బాసిత్, ఎండి రఫీక్, జానీ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0తో వినియోగదారులకు లబ్ధి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : జీఎస్టీ 2.0తో వినియోగదారులకు గణనీయమైన లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. జీఎస్టి 2.0 అవగాహన కల్పించేందుకు 17 రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" ప్రచారంలో భాగంగా ఈరోజు ఏలేశ్వరం పట్టణంలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రక్కులతో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీని ఎమ్మెల్యే సత్యప్రభ జెండా ఊపి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీఎస్టీ 2.0 అమలుతో వాహన విని యోగదారులకు అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని వాహన విడిభాగాలు, బీమా, వాహనాల కొనుగోలు వంటి రంగాల్లో ధరలు తగ్గడంతో ఆటోమేటివ్ రంగం మరింత అభివృద్ధి దిశగా సాగుతుందని అన్నారు. కార్లు, బస్సులు, ట్రక్కులు వాహ నాలు, ఇతర ద్విచక్ర వాహనాల ధరలు తగ్గడంతో ప్రజలకు ప్రత్యక్ష లాభాలు చేకూ రుతున్నాయని జీఎస్టీవలన రవాణా రంగంలో పెను మార్పులు చోటు చేసు కుంటు న్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ధూళిపూడి బాబి ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - తాళ్ళరేవు : మండలం పి మల్లవరంలోని రైతులకు కృషి అమృత్ గోవు ఆధారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్ర రైతు ధూళి పూడి వెంకటరమణ (బాబి) ప్రపంచ ఆహార దినోత్సవ సందర్భంగా ఆహారపు అలవాట్లు పై అవగాహనా కలిగించారు. ప్రతీ రైతు తమ సొంత పొలంలో కొంత భూమిని ప్రకృతి వ్యవసాయానికి కేటాయించి కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చెయ్యాలని, రసాయనాలు బదులు కషాయాలు వాడడానికి ప్రయత్నం చెయ్యాలన్నారు. ఈ సందర్భంగా రైతులు అందరికి రాగులు, కొర్రలు, సామలు, జొన్నలుతో తయారు చేసిన ఇడ్లీలు రైతులుకి పెట్టారు. ఈ కార్యక్రమంలో నేతల చంటి, నాగరాజు, నాగార్జున, పాపారావు, వర్మ, పాండురంగారావు, సింహచలం, తదితరులు పాల్గొన్నారు.

బాలికల దినోత్సవం ముగింపు వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం స్త్రీ శక్తి భవనం కార్యాలయం వద్ద గురువారం ఐసీడీయస్ ప్రాజెక్టు జగ్గంపేట ఆధ్వర్యంలో పోషకహార మాసోత్స వాలు, అంతర్జాతీయ బాలికా దినో త్సవం ముగింపు వేడుకలు సీడీపీఓ యమ్ పూర్ణిమ అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరైయినారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు పోషణ మాసోత్సవం ద్వారా పిల్లలు ఎదుగుదలకు తల్లుల్లో అవగాహన కల్పించే దిశగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు గ్రామ గ్రామాన నిర్వహించాము అని తెలిపారు. ప్రజలకు సరైన పోషకహారం తీసుకోవడం వలన కలిగే లాభాలను తెలియజేయడం ద్వారా ఆరోగ్యాకరమైన జీవన శైలి అవలంబిస్తే రేపటి సమాజానికి పిల్లలే బలమైన మూల స్తంభాలుగా నిలుస్తారన్నారు. 6నెలల నుండి 3సం.ల వయసు గల పిల్లలకు బాలామృతం ఇస్తున్నామని పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంచుతుందని, ఆకలిని మెరుగు పరుస్తుంది. శారీరక ఎదుగుదలకు సహా యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ యమ్ పూర్ణిమ మాట్లా డుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న హైస్కూల్ నందు బాల్య వివాహాలు, సైబర్ సేఫ్టీ, బాలల హక్కుల పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోతుల మోహన్ రావు, కోర్పు సాయి తేజ, బొల్లం రెడ్డి రామకృష్ణ, జగ్గంపేట సిఐ వైఆర్‌కె శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, స్థానిక కూటమి నాయకులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు యుటిఎఫ్ ఘన స్వాగతం

విశాలాంధ్ర - మండపేట : 2025 మెగా డీఎస్సీ ద్వారా నూతనంగా ఎంపికై మండపేట పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్స్, బాలికల ఉన్నత పాఠశాలలో విధుల్లో చేరిన ఉపాధ్యాయులను ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండపేట పట్టణ శాఖ సాదరంగా ఆహ్వానించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సేవా కాలంలో ఉపయోగపడే సర్వీస్ రిజిస్టర్, యుటిఎఫ్ డైరీ అందజేయడమే కాకుండా, ట్రెజరీ ఐడి, పీఆర్ఏఎన్, ఎపిజిఎల్ఐ తదితర అప్లికేషన్లను పూరించడంలో సహాయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండపేట మండల విద్యాశాఖ అధికారి సిహెచ్‌వి సోమిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలోకెల్లా మహోన్నతమైనది. పేద విద్యార్థుల ఉన్నతికి తమ సేవలను అంకితం చేస్తేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహతో కూడిన సంఘంగా యుటిఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి బి రాజేంద్ర, మండల శాఖ ప్రధాన కార్యదర్శి తాడి శ్రీనివాస్, జిల్లా కుటుంబ సంక్షేమ సంఘం సహాధ్యక్షుడు జి సుధాకర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు ఎం శ్రీనివాస్, కె సత్తిబాబు, వివి శ్రీదేవి పాల్గొని నూతన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

టీడీపీలోకి ఏడిద సర్పంచ్

విశాలాంధ్ర - మండపేట : క్రమశిక్షణతో, అంకితభావంతో తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసి పార్టీకి మరింత గుర్తింపు తీసుకువస్తానని ఏడిద గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం తెలిపారు. వైసీపీ సీనియర్ నాయకుడు, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం గురువారం టీడీపీలో చేరారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో ఆయన తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ ఆశీర్వాదంను సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఆశీర్వాదం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి కొత్త దిశగా సాగుతోందని తెలిపారు. అంకితభావంతో పనిచేసి టీడీపీని మరింత బలపరచేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి జీఎస్టీ ఫలాలు

- అవగాహనా ర్యాలీలో ఎమ్మెల్యే నానాజీ ఎంపీ సానా సతీష్

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : కేంద్ర ప్రభుత్వం సంస్కరణలు భాగంగా తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 ధరల భారం తగ్గింపు పై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్థానిక సర్పవరం జంక్షన్ నుండి నాగమల్లి తోట జంక్షన్ వరకు భారీ బైక్ ఆటో మినీవేన్లతో చైతన్య ర్యాలీ నిర్వహించారు. అనంతరం రవాణా శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. జీఎస్టీ 2.0 పన్ను సంస్కరణల ద్వారా ఇటీవల అమలులోకి వచ్చిన పన్ను రేట్ల తగ్గింపుల ఫలితంగా అనేక వస్తువుల ధరలు తగ్గాయన్నారు. తద్వారా సామాన్య మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ప్రజలకు భారం తగ్గి దీపావళి పండుగలను మరింత ఆనందంగా చేసుకునే సువర్ణ అవకాశం లభించిందని అన్నారు. సామాన్యులకు ప్రయో జనం చేకూరేలా 99 శాతం వస్తువులను ఐదు శాతంస్లాబు పరిధిలోకి చేర్చారని, ఆరోగ్య భీమా పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు.

ఈ సందర్భంగా జీఎస్‌టి ధరల తగ్గింపు పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాణిజ్య శాఖ, పరిశ్రమల శాఖ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ సహకారంతో ఒక ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు జీఎస్టీ మార్పులపై స్పష్టమైన అవగాహన, ధరల పారదర్శకత, వ్యాపారాభివృద్ధి లక్ష్యం కావాలన్నారు. రవాణా శాఖ అధికారులు లాజిస్టిక్ రంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీయే ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. వాహనాల ఖర్చు నిర్వహణ వ్యయం తగ్గించి జీఎస్టీ ద్వారా పన్ను తగ్గించారని రవాణా రంగా కార్మికులు ఈ విషయం అర్థం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఇది ప్రచారం కాదని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణి దల పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కూటమి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, శ్రేణులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, వేన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

తుమ్మలపల్లి శివాజీకి పరామర్శ

విశాలాంధ్ర - జగంపేట : జగంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కిర్లంపూడి గ్రామంలో మాజీ రాష్ట్ర కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్ బెల్లకుర్తి శివాజీ తనయుడు వెంకటేష్ ఇటీవల స్వర్గస్తులైనారు. గురువారం వారి గృహంలో నిర్వహించిన వారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లపు దొరబాబు, కిర్లంపూడి మండల ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్, జగ్గంపేట నియోజకవర్గం ఐటీ కో ఆర్డినేటర్ హరి జగ్గంపేట నియోజకవర్గం ఐటీ కో ఆర్డినేటర్ అరినే రాజేష్, నాగపోయిన శివ, చిక్కాల భగవాన్, బోండా వెంకటరమణ, బోండా నందిబాబు, మాదారపు వీరబాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీ ప్రొఫెసర్ పాలేపు నారాయణరావుకు

డా సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ బోధకుడు పురస్కారం-2025

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డా పాలేపు నారాయణరావు ప్రతిష్టాత్మకమైన సొసైటీ ఫర్‌లెర్నింగ్ టెక్నాలజీ (సొనెట్) వారి ఇంటర్నేషనల్ డా సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ బోధకుల పురస్కారం-2025ను అందుకున్నారు. అని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ పురస్కారం సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీ (సొలెట్) ఆధ్వర్యంలో అక్టోబర్ 12, 2025న విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలెట్ సీఈఓ డా ప్రసాద్, ఏఐసిటీఈ (భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ) చీఫ్ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్, అనువాదినీ (విద్యామంత్రిత్వ శాఖ) సీఈఓ డా బుద్ధ చంద్రశేఖర్‌ల చేతుల మీదుగా డా నారాయణరావు ఈ పురస్కారం అందుకున్నారు. డా నారాయణరావు వారి విద్యా నిష్ఠ, పఠన విద్య నూతన ఆవిష్కరణలు, విద్యారంగంలో చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవల, ఆయన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మిజోరంలో ఇన్‌స్టిట్యూషనల్ పోస్ట్‌డాక్టోరల్ ఫెలోషిప్ పూర్తి చేయడం జరిగింది. అవార్డు గ్రహీత డా పాలేపు నారాయణరావుకు ప్రో ఛాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి, ప్రొ వైస్ ఛాన్సలర్ డా రమేష్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డా ఆర్‌వివి కృష్ణ, అధ్యాపకులు, ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

జీఎస్టీ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరాలి

విశాలాంధ్ర - అమలాపురం : ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణల ప్రతిఫలాలు ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా విస్తృతమైన ప్రచారం చేస్తున్నట్లు స్టేట్ జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ, కూటమి పార్టీ సీని యర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ తగ్గింపు అవగాహన సమావేశంలో ఇరువురు ముఖ్య అతి థులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఒక దేశం ఒక పన్ను నినా దంతో ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టి తగ్గింపు సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలు, వ్యాపా రస్తులుకు మేలు జరిగేలా జీఎస్టి సం స్కరణలు చేశారన్నారు. గతంలో 4స్లాబులుగా ఉన్న జీఎస్టీను 2 స్లాబులుగా సంస్కరించి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా జీఎస్టి ఉన్నదన్నారు. సూపర్ జీఎస్టి-సూపర్ సేవింగ్స్ పట్ల అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారస్తులకు అవగా హన కల్పించే నిమిత్తం ప్రభుత్వం అవగాహన సద స్సులు, ఇంటింట ప్రచారం, ర్యాలీలు నిర్వహిస్తున్నదన్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో ఒక నూతన అధ్యయమని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఏఎంసీ చైర్మన్ రిశ్వంత్‌రాయ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, టీడీపీ పట్టణ అధ్యక్షులు శివ, ఆటో యూనియన్ల గౌరవ అధ్య క్షుడు కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయ కులు కడియాల రాఘవన్, మేడిశెట్టి శేషారావు, మేడిశెట్టి సూర్యనారాయణ, దొమ్మల పాటి విజయ లక్ష్మి, ఆటో యూనియన్ నాయకులు, ఓనర్లు, డ్రైవర్లు, మినీ గూడ్స్ వెహికల్స్ నాయకులు, చాం బర్ ఆఫ్ కామర్స్ వ్యాపార వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించండి

విశాలాంధ్ర - పెద్దాపురం : దీపావళి మందు గుండు సామాగ్రిప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించి ప్రజలందరూ అహ్లాదకరమైన వాతావరణంలో దీపావళి పర్వదినాన్ని సంతోషంగా జరుపుకునేలాగ దీపావళి బాణసంచా తయారీ దారులు, విక్రయదారులు సహకరించాలని అసిస్టెంట్ అగ్నిమాపక అధికారి జగన్నాథం శ్రీహరి పేర్కొన్నారు. పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో బాణాసంచా తయారీదారులు, తాత్కాలిక విక్రయ దారులతో సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే ఈ సం వత్సరం దీపావళి సామాగ్రి తాత్కాలిక విక్రయదా రులకు నిబంధనలను కఠినతరం చేసిందని, ప్రభు త్వం నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం తో పాటు, నిరంతరం నిఘా ఉంచినట్లు వెల్లడిం చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సిహెచ్ వెం కట లక్ష్మీ, ఎస్సై మౌనిక తదితరులు పాల్గొన్నారు.

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: మహీంద్ర టవర్స్, పి.కె. కుర్నే చౌక్, వర్లి, ముంబయి, మహారాష్ట్ర-400 018

CIN - U65922MH2007PLC169791

మేము 16-01-2026 వ తేదీ నుండి ఈ క్రింద తెలిపిన బ్రాంచీలు మెర్జి కాబోవుచున్నవని తెలియజేయుచున్నాము

మూసివేయు & మెర్జిచేయు బ్రాంచీలు

నర్సీపట్నం: యుటిలిటీ ఆర్.ఎఫ్.ఏ.వి.సెంటర్ రెండవ అంతస్తు, డోర్ నెం: 5-18, రామ్‌నగర్ కాలని, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్-531116	తుని: హెచ్.నెం:3-1-35/2, ఫైర్ స్టేషన్ ఎదురు, యం.ఆర్.పేట, గుంటూరు రోడ్, తుని, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533401
పెనుగొండ: యుటిలిటీ ఆర్.ఎఫ్.ఏ.వి మొదటి అంతస్తు, డోర్ నెం.33-73, చెరుకువాడ వద్ద భవనం, పెనుగొండ, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534320	తణుకు: గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం.16-11-24, ఉండ్రాజవరం సెంటర్, గణేష్ చౌక్ దగ్గర, అత్తిలివారి వీధి, తణుకు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534211

పైన సూచించిన తేదీ తర్వాత పైన తెలిపిన బ్రాంచీల కార్యకలాపములు నిలిపి వేయబడును. ఖాతాదారులు అందరికి తెలియజేయునది ఏమనగా అన్ని సదుపాయములు అలాగే లోన్, ఇయంఐ చెల్లింపులు మొ॥ వాటి కొరకు పై తెలుపబడిన మెర్జిచేయబడిన బ్రాంచిల యందు సంప్రదించగలరు.

తేది: 17-10-2025 అధీకృత అధికారి, మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సాగు భూముల్లోకి ఉప్పునీరు స్పందించని అధికారులు

విశాలాంధ్ర - కాకినాడ, అల్లవరం : కొమరగిరిపట్నం గ్రామంలో నాలుగో నెంబర్ ఆయకట్టు సాగు భూముల్లోకి ఉప్పునీరు వస్తున్న స్పందించని అధికారులు. ఆనాడు ఆ ప్రభుత్వం, ఈనాడు ఈ ప్రభుత్వం వచ్చినప్పటికీ జిల్లా యంత్రాంగం పట్టించుకోవడంలో విఫలం అవుతున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడి జిల్లా యంత్రాంగమంతా అందుబాటులో ఉన్నప్పటికీ రైతులు స్పందనకు ఫిర్యాదు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. సుమారు ఆరు సంవత్సరాల నుండి ఆయకట్టు భూముల్లోకి ఉప్పునీరు వస్తుందని సాగు చేసేందుకు వీలు లేక బీడు భూముల లాగా ఉండవలసి వస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించకపోతే మల్కిపురం మండలం సంకల గుప్తం, కేసనపల్లి భూముల లాగా మారిపోతాయని ఆవేదన చెందుతున్నారు. ఎప్పటికీ ఉప్పునీరు వలన బావులు ఉప్పునీరుగా మారిపోయాయని, తాగేం దుకు మనుషులకే కాదు పశువులకు కూడా నీరు లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సాగు భూముల్లోకి ఉప్పునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిమజ్జనాలు ముగిశాయి.. విగ్రహాలు మిగిలాయి

- కొవ్వూరు గోష్పాద క్షేత్రం స్నానాల రేవులో దర్శనమిస్తున్న వైనం
- కలెక్టర్ వస్తున్నారని తెలిసి కూడా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం
- కొద్ది రోజుల్లో రానున్న కార్తీక మాసం

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలో పారిశుధ్య నిర్వహణ కోసం ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మరి కొద్ది రోజుల్లో గోదావరి హారతి కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతుంది. ఈ నేపథ్యంలో గోష్పాద క్షేత్రానికి జిల్లా కలెక్టర్ వస్తున్నారని తెలిసి కూడా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఈ క్షేత్రం లో శుభ్రతకు తిలోదకాలు ఇవ్వటం చచ్చినయాల్సిందిగా మారింది. అదేవిధంగా మరో వారం రోజుల్లో కార్తీకమాసం రానుంది ఈ సందర్భంగా ఈ క్షేత్రంలోని స్నానాల రేవులో భక్తులు స్నానం ఆచరించి ఒడ్డున ఉన్న శివాలయంతో పాటు పలు ఆలయాలను సందర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. దాదాపు నెల రోజులు పాటు సాగే కార్తీక మాసంలో పట్టణం లోని ప్రజలే కాక పరిసర ప్రాంతాల్లోని భక్తులు కూడా వచ్చి పుణ్యస్నానాలు చేస్తారు. ఇటువంటి నేపథ్యంలో ఇంతటి ప్రాధాన్యత గల స్నానాలు రేవులో గణేష్ నిమజ్జనం, దుర్గామాత నిమజ్జనాలు జరిగాయి. ఇది జరిగి వారం రోజులు కావ స్తున్నా మున్సిపాలిటీ మాత్రం నిద్రావస్థ నుంచి మేలుకోకపోవడం విచిత్రంగా కని పిస్తోంది. ఇప్పుడే కాదు ఎప్పుడూ కూడా గోష్పాద క్షేత్రంలోని పారిశుధ్య నిర్వహణ ఇలాగే ఉండడంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీ రేవు పక్కనే పితృ కర్మలకు పిండాలు పెట్టే రేవు పక్కనే ఉండడంతో ఆ క్రతువును నిర్వహించిన వారు తీరిక వెళ్లిపోవడంతో దానికి సంబంధించిన సామాన్లు అక్కడే ఉండిపోతున్నాయి. ఇది కూడా మున్సి పాలిటీకి పెద్ద గుదిబండగా మారింది. ఈ రేవులలో స్నానాలు ఆచరించేవారు పాత బట్టలు తదితర సామాగ్రి మెట్ల మీద పాడేయడంతో పారిశుధ్యం మరింత దిగజారుతోంది. కార్తీకమాసం వస్తున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని పారిశుధ్య విషయంపై అధికారులు శ్రద్ధ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

3 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

కమిషనర్‌కు నోటీసు ఇచ్చిన యూనియన్ బాధ్యులు

విశాలాంధ్ర - అమలాపురం : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీ యసి అమలాపురం శాఖ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ అపరిష్కృత సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ ఏఐటీయూసీ అను బంధ సంఘమైన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బాధ్యులు సిడిఎంఏకి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ అంశాన్ని పురస్క రించుకుని 2025 నవంబర్ 3 మూడు నుంచి కార్మికులు సమ్మెలోకి వెళ్ళనున్నారనీ సమ్మె నోటీసులు పేర్కొన్నారు. పారిశ్రామిక వివాద చట్టం 1947లో సెక్షన్ 21 22 అనుసరించి రాష్ట్ర సమ్మె నోటీస్ కొనసాగింపుగా అమలాపురం పాలక సంఘం అధి కారులకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్థానిక శాఖ ద్వారా అక్టోబర్ 15న నోటిసు ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సి పాలిటీలు నగర పాలక సంస్థ లో ప్రాంతాల విస్తీర్ణం విపరీతంగా పెరిగినం దున కార్మికుల నిష్పత్తి పెంపుదల చేయాలనీ, పర్మినెంట్ వేకెన్సీస్‌లో అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యు లర్ చేయాలి. వికాస్ కార్మికులను ఔట్సోర్సింగ్‌లోకి తీసుకోవాలి. పర్మినెంట్ కార్మి కుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, పారిశుధ్య ఇతర ఇంజనీరింగ్ కార్మికు లను ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలు అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్స్ మెరుగైన పనితీరు కలిగి స్వచ్ఛ సర్వేక్షన్‌లో అవార్డులు అందుకుంటున్నారు. పని నిర్వహణ పరిణతి చెందిన వారిని యూనియన్ బాధ్యులు తెలిపారు.

అన్ని వయసుల వారిపై జీవనశైలి ప్రభావం

-కలెక్టర్ మహేష్ కుమార్

విశాలాంధ్ర - అమలాపురం : సమాజంలో మారుతున్న జీవనశైలి ప్రభావం అన్ని వయస్సుల వారి పైనా తీవ్రంగా పడుతోందన్న నేపథ్యంలో ఆశ్రమ పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా విద్యార్థులతో విపస్యన జ్ఞాన సాధన చేపట్టి విద్యార్థినీ, విద్యార్థులలో క్రమ శిక్షణ, చదువుల పట్ల ఆసక్తి ఏకాగ్రత జీవితం పట్ల సరైన అవగాహన మార్పులు తీసుకువస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో సాంఘిక, బీసీ సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాళ్ళు ప్రధానో పాధ్యాయులతో సమావేశం నిర్వహించి మూడు నెలలు పాటు విపశ్యన జ్ఞాన సాధన ఆనా పానా కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల మానసిక స్థితి విద్య పట్ల ఆసక్తి వంటి పన్నెండు పారామీటర్ల వారీగా ప్రోగ్రెస్ కార్డు రూపొందించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నేటి ఆధునిక యుగంలో చదువు కుంటున్న పిల్లల నుండి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరి జీవితంలో మానసిక ఒత్తిడి సాధారణమైన భాగంగా మారిపోయిందన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో విజయం సాధించాలంటే బాల్యం నుంచి ఏకాగ్రత, క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ, ఒత్తిడిని జయించే మానసిక బలంతో ముందు కెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అలాంటి మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకునే మార్గమే ధ్యానం మెడిటేషన్ అన్నారు. ఇదే నేపథ్యంలో అంతర్జాతీయ దమ్ము నాగార్జున మెడిటేషన్ సెంటర్ నాగార్జున సాగర్ బృంద ఆచార్య నిపుణులతో ఒప్పందం కుదుర్చు కోన్నట్టు తెలిపారు. జ్ఞాన సాధన చేసే దిశగా శిక్షణ కార్యక్ర మాలను తరగతి టీచర్లకు, వాలంటీర్లకు పది రోజులు పాటు ఇప్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలల ప్రధాన ఉపాధ్యా యులతో పిల్లలను జ్ఞాన సాధన మూలంగా వచ్చిన మార్పులను ఆశ్రమ పాఠశాల వారీగా ఆరా తీశారు. మరికొంత కాలం పాటు మెడిటేషన్ అవసరం. జ్ఞాన సాధన కొరకు కార్యాచరణను సిద్ధం చేస్తామని తెలి పారు. విపష్యన ఆచార్య నిపుణులు ప్రహ్లాద మాట్లా డుతూ విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచడం ద్వారా వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడాలనే లక్ష్యం ధ్యానంతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం, మంచి వ్యక్తిత్వ లక్షణాలు పెరిగి, జీవితంలో మెరుగైన స్థాయికి ఎదగ గలుగుతారన్నారు. అంతర్జాతీయ విపశ్యన మెడిటేషన్ సెంటర్ వాలంటీర్ల బృందం సహకారంతో ఈ ధ్యానాన్ని జిల్లాలోని గురు కుల పాఠశాలల్లో వంద రోజులుగా కొనసాగిస్తున్నారన్నారు. విపశ్యన సహాయక ఆచార్యుల బృందం ఆయా పాఠశాలల్లో ఆడియో సిస్టమ్ ద్వారా ప్రసారమయ్యే సందేశాల ఆధారంగా విద్యార్థులతో మిత్ర మైండ్ ఇన్ ట్రైనింగ్ ఫర్ రైట్ అవేర్నెస్ ధ్యానాన్ని చేయి స్తున్నారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, మొబైల్సేషన్ అధికారి బివివి సుబ్ర హ్మణ్యం, విపశ్యన ఆచార్య ప్రతినిధి అమర్, ప్రధానోపా ధ్యాయులు ప్రిన్సిపాల్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల్లో ఐక్యత ఎంతో అవసరం

విశాలాంధ్ర - పెద్దాపురం : ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం పెద్దాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గురువారం మధ్యాహ్నం జరిగింది. ఈ సమావేశమునకు బి రమాదేవి అధ్యక్షత వహించిగా రాష్ట్ర అధ్యక్షులు సాయి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించుకోవాలంటే ఉద్యోగులలో ఐక్యత ప్రధానంగా ఉండాలి మరియు సంఘ అభివృద్ధికి తోడ్పడాలి అని పిలుపునిచ్చారు. తదుపరి కోనసీమ జిల్లా నాయకుడు సుబ్బారావు, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి నాయకులు మోహన్, ప్రసన్న మరియు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తోకల ప్రసాద్ తోబాటు పి రవికుమార్, ఎన్ సత్యనారాయణ పాల్గొని ప్రసంగించడం అయినది. ఈ సమావేశంలో పెద్దాపురం యూనిట్ నుండి బి రమాదేవి, హెడ్ నర్స్, బ్రాంచ్ కన్వీనర్, కో కన్వీనర్లుగా శారద, స్టాఫ్ నర్స్, మరియు కమల కుమారి, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులచే నామినేట్ చేయబడినారు. త్వరలోనే కాకినాడ జిల్లా సమావేశం కాకినాడలో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

గోదావరి పుష్కరాల సన్నాహాలు వేగవంతం

ఘాట్ల పరిశీలనలో కలెక్టర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర - కొవ్వూరు : రానున్న గోదావరి పుష్కరాలు దృష్ట్యా, ఘాట్ల అభివృద్ధి పనులు, సౌకర్యాలు మరియు భక్తుల సురక్షత ఏర్పాట్లపై హేతుబద్ధత విధానంలో ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలనీ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ "రాజమండ్రి మరియు కొవ్వూరు డివిజన్ పరిధిలోని పుష్కరఘాట్ల వద్ద భక్తుల సౌకర్యం, శుభ్రత, రవాణా, భద్రత అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. గురువారం కలెక్టర్ పర్యటన నేపథ్యంలో కొవ్వూరు గోష్పాదం క్షేత్రం, ఘాట్లను పడవ ద్వారా పరిశీలించారు. అనంతరం "గోదావరి నీరాజనం" పోస్టర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష నిర్వహిస్తూ రానున్న గోదావరి పుష్కరాలు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లపై ఉన్నత స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల బృందం సమీక్షా సమావేశం జరగనున్న నేపథ్యంలో, జిల్లా స్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు సన్నాహాలు వేగవంతం చేసే విధానం లో క్షేత్ర స్థాయిలో పరిశీలనా జరుగుతోందని వెల్లడించారు. భక్తుల సౌకర్యం, భద్రతా చర్యలు, పారిశు వైద్య సేవలు తదితర అంశాలపై విభాగాల వారీగా సమీక్షించి, తక్షణమే లోపాలను సరిది ద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఘాట్ వద్ద సదుపాయాలు సమగ్రంగా ఉం డేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, శ్రీవత్స కన్సల్టెంట్స్ బి. కిరణ్, దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ చిన్ని, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పి మురళీకృష్ణ ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ ఎండిఓ ఏఈ జి. సందీప్, ఇరిగేషన్ ఈఈ జి. శ్రీనివాస్, డి ఈ కే. త్రినాథ్, ఏఈ మణికంఠ, జిల్లా టూరిజం ఆఫీసర్ పి. వెంకటాచలం, ఆర్‌డీ సిహెచ్. పవన్ కుమార్, ఈఈ జి. రూప్ కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్, చాలెంజెస్ అంశంపై సెమినార్

విశాలాంధ్ర - మండపేట : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి సెమినార్‌లో భాగంగా క్వాంటం ఏజ్ బిగిన్స్-పొటెన్షియల్స్ అండ్ ఛాలెంజెస్ అనే అంశంపై మండపేట మండల స్థాయిలో సెమినార్ స్థానిక గవర్న మెంట్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సెమి నార్‌లో మండపేట ఎస్ఎస్‌వివి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినులు వట్టూరి నవ్యశ్రీ (9వ తరగతి) ప్రథమ స్థానం, ఈతా గాయత్రి దేవి (9వ తరగతి) ద్వితీయ స్థానం సాధించారు. విద్యార్థినులను, గైడ్ టీచర్లైన కొవ్వూరి గోపాల కృష్ణారెడ్డి, మానేపల్లి శ్రీనివాస్‌లను మండల విద్యాశాఖాధికారి సిహెచ్‌వి సోమిరెడ్డి, గవర్న మెంట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఓవిఎస్ఎస్ శ్రీనివాస్, ఎస్ఎస్‌వివి మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు అభినందించారు.

లిక్కర్ సిండికేట్ వ్యవహారంలో చక్రం తిప్పుతున్న టిడిపి నగర ఆధ్యక్షుడు మజ్జి : మాజీ ఎంపి భరత్ రామ్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టి నకిలీ మద్యం అమ్మ కాలకు, సిండికేట్లుగా వ్యవహరించి నకిలీ మద్యం దోపిడీకి పాల్పడుతున్న టిడిపి నాయకుల బండారం బట్టబయలు అయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ క్రమంలో లిక్కర్ సిండికేట్ గా రాజ మండ్రి అర్బన్, రూరల్ ప్రాంతాలలో చక్రం తిప్పుతున్న రాజమండ్రి తెలుగు దేశం పార్టీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు లిక్కర్ సిండికేట్ వ్యవహారాలు నడుపుతున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజమండ్రి పరిధిలో ఉన్న 39 షాపుల యజమానులు ఐక్యతతో రేట్లు పెంచి అమ్మకాల సాగించాలని నిర్ణయించారని తెలిపారు. లిక్కర్ సిండికేట్‌లు అమ్ముతున్న అధిక ధరలకు అడ్డు చెప్పకుండా ఎక్సైజ్ అధికారులకు షాపులలో అమ్మకాలను బట్టీ ఎక్సైజ్ అధికారులకు లంచాలు ఇవ్వాలని నిర్ణయించారని తెలిపారు. సిండికేట్లలోని షాపుల పై ఎక్సైజ్ అధికారులు కేసులు పెడితే ఎక్సైజ్ నిబంధనల ప్రకారం ఒక షాపునకు ఒక్క కేసు మాత్రమే నమోదు చేయాలని సిండికేట్లు నిర్ణయించారని ఆరోపించారు. 39 షాపుల యజమానుల నుంచి 100 రూపాయల బాండ్ పేపర్ పై సం తకాలు తీసుకొవడం తోపాటు, లక్ష రూపాయలు విలువ గల చెక్కులను తీసు కోవాలని మద్యం సిండికేట్లు నిర్ణయానికి వచ్చారని తెలిపారు. మద్యం షాపుల నిర్వహణలో 39 షాపుల సిండికేట్ యజమానులు ఐక్యతతో ముం దుకు సాగాలని టిడిపి నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు సూచించడం దారు ణమన్నారు. రాంబాబు పై సెక్షన్ 37(%ఖ%), 39(1)(2) ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ యాక్ట్ అండ్ బిఎన్ఎస్ సెక్షన్ 274, 276 ప్రకారం కేసు నమోదు చేయాలని భరత్ డిమాండ్ చేశారు.

ఆదిత్య యూనివర్సిటీలో ప్రపంచ ఆహార దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న జరుపుకునే ప్రపంచ ఆహార దినోత్సవంను పురస్కరించుకుని, ఆదిత్య యూనివర్సిటీ వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిత్య డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫీూూ ప్రకటించిన అంశం ు "నీరు జీవం, నీరు ఆహారం- ఎవ్వరినీ వెనుకకు విడిచిపెట్టవద్దు" నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చడం అభినందనీయం అని వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగం వారిని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆహార భద్రత, ఆహార వ్యర్థాల తగ్గింపు, స్థిరమైన ఆహార ఉత్పత్తి పద్ధతి ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ అవగాహన వ్యవసాయ ఉత్పత్తుల వినియోగంలో ఉన్న ఇంజనీరింగ్ దృష్టికోణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ డా ఆదిరెడ్డి రమేష్, డీన్ డా ఎంవి రాజేష్, విభాగాధిపతి డా బి కృష్ణ కాంత్, కార్యక్రమం కో ఆర్డినేటర్లు డా వివిస్ కృష్ణ, రంగినేని మానస విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మండపేట : మండలంలోని ఇప్పనపాడు లాకుల వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల ప్రకారం, హెూండా షైన్ ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి లాకుల వద్దకు రాగానే ముందున్న లారీని బలంగా ఢీకొన్నాడు. ఢీకొన్న తీవ్ర తకు బైక్‌తో పాటు అతడి తల పగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

శృతి మించుతోన్న కూటమి సర్కార్ అరాచకాలు

- కల్తీ మద్యం కుంభకోణంపై డైవర్షన్ పాలిటిక్స్
- సాక్షి పై కేసులు పత్రికా స్వేచ్ఛపై దాడి
- గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్ వ్యాఖ్యలు హేయం
- జమ్మలమడక నాగమణి

విశాలాంధ్ర - కాకినాడ రురల్ : దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూసేలా సంక్షేమ పాలన అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంద న్నారు. ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు జమ్మలమడక నాగమణి గురువారం ఆమె రాష్ట్రంలో జరుగుతున్న ఆరాచక పాలనపై పత్రికా ప్రకటన విడుదల చేసారు. పరిపాలన, సంక్షేమం లో ఎవరైనా జగన్మోహన్ రెడ్డిని అనుసరించా ల్సిందేనని స్పష్టం చేసారు. మద్యం అమ్మకాల్లో అనుసరించిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని అప్పట్లో వైసిపి ప్రభుత్వం తొలిసారిగా అమల్లోకి తీసుకువచ్చిన విషయాన్ని నాగమణి గుర్తు చేస్తూ నేడు కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని అవలం భి స్తుందన్నారు. ఆరాచక పాలన సాగిస్తోన్న కూటమి ప్రభుత్వంపై నిజాలు నిక్కచ్చిగా ప్రచురి స్తోన్న సాక్షి దినపత్రికపై పోలీసులు వ్యవహరిస్తోన్న తీరు దుర్మార్గమన్నారు. ప్రజాకంటక పాలనను నిలదీ స్తున్న సాక్షి మీడియాపై ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంభిస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తుం దని మండిపడ్డారు. విజయవాడ, నెల్లూరు సాక్షి కార్యాలయాలకు వెళ్లిన పోలీసులు అలజడి సృష్టించి ఆందోళన కలిగించారని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు చేరవేస్తున్న సాక్షిపై జులు ప్రదర్శిస్తూ పైశాచిక ఆనందాన్ని చంద్రబాబు ప్రభుత్వం పొందుతోందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ సెంటర్‌ను ప్రారంభించి అదేదో సాధించినట్టు జబ్బలు చరుచుకుంటున్నారన్న నాగమణి..అదే విశాఖ నగరంలో వైసిపి ప్రభుత్వం హయాంలో జగన్మోహన్ రెడ్డి అడుగులు పడిన విషయం గుర్తు చేసారు. విశాఖ కేంద్రంలో గతంలో గౌతం అదాని సంస్థతో జరిగిన ఒప్పందం పూర్తిగా కార్యరూపం దాల్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించడం పరిపాటిగా మారిందని నాగమణి ఆగ్రహం వ్యక్తం చేసారు. గంగాధర నెల్లూరు వైసిపీ సమన్వయకర్త కృపాలక్ష్మిపై ఎమ్మెల్యే థామస్ చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మహిళల పట్ల ఎలా ప్రవర్తించాలో మా అధినేత జగన్‌ను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. నకిలీ మద్యం కుంభకోణంలో పీకల్లోతూ కష్టాల్లో మునిగి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు తెరతీసి ఇటువంటి చవకబారు పనులు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి ఆగ్రహం వ్యక్తం చేసారు.

వెన్నుపాము సమస్యలను నిర్లక్ష్యం చేయరాదు

విశాలాంధ్ర - కాకినాడ రురల్ : వెన్నుపాములో వచ్చిన సమస్యను నిర్లక్ష్యం చేస్తే కాళ్లు చచ్చుబడిపోయే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఫార్మసిస్ట్ శ్రీవాణి పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెన్నుముక దినోత్సవం పురస్క రించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. శరీరానికి ఒక ఆకృతి రావడానికి ఉపయోగపడే వెన్నుపాములో 33 వెన్నుపూసలు ఉంటా యన్నారు. ప్రతి రెండు వెన్నుపూసల మధ్య డిస్క్ ఉంటుందని ఇవి జారడం లేదా అరిగిపోవడం వలన నడుం నొప్పి వస్తుందన్నారు. ఏదైనా ప్రమాదాలలో వెన్నుపూసలు పక్కకు జరగవలన నడుం నొప్పి స్థిరంగా ఉంటుందన్నారు. రెండు వెన్నుపూసలను కలిపే కీళ్లు అరిగినా నడుం నొప్పి వస్తుందన్నారు. క్షయ వ్యాధి వలన వెన్నుపూసలో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం కూడా ఉంద న్నారు. రోజు శారీరక వ్యాయామం చేయడం వలన ఆరోగ్యకరమైన వెన్నుపూ సను సంరక్షించుకోవచ్చని శ్రీవాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘు అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, సూర్యనారాయణ ,చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని పాండవులపాలెం, బవురువాక గిరిజన సబ్ ప్లాన్ గ్రామాల్లో గురువారం రైతులకు మామిడి, జీడి మామిడిలో సస్య రక్షణ చర్యలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ వెంకట నరసరావు మాట్లాడుతూ మామిడి తోట రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు చీడపురుగుల నివారణకు నవంబర్ నెలలో వేప నూనె 5. మిల్లీలు, కార్బన్డిజం 1 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. జీడిమామిడి తోట రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కొత్త చిగురు వేసేటప్పుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ, పూత సమయంలో లామడా సైహలోత్రిన్ 2.0 మి.లీ, బటాణి గింజ దశలో ప్రొఫెనోఫాస్ 2 మి.లీ, కార్బన్డిజం 1 గ్రా, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. రసా యన ఎరువుల వాడకం తగ్గించి జీవన ఎరువులు(బయో ఫెర్టిలైజర్స్) ఫాస్ప రస్ సొల్యూబులిజింగ్ బ్యాక్టీరియా(పిఎస్బి), ఆజటోబ్యాక్టర్, కెఆర్బి, ఆజో స్పైరిల్లమ్ ఇనాక్యూలంట్ వాడటం వలన పంటలు, భూమి సారవం తంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్టికల్చర్ అధికారి దివ్యశ్రీ ఆధ్వ ర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఓ దివ్యశ్రీ మాట్లాడుతూ మామిడి, జీడిమామిడి, ఇతర ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ లను వివరించారు. బిందు సేద్యంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% ప్రభుత్వ రాయితీ ఉందని వివరించారు. అనంతరం జీడి మామిడి తోటలను పరిశీ లించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాండ వుల పాలెం గ్రామ సర్పంచ్ గుమ్మడి రామలక్ష్మి అన్నవరం, బౌరువాక ఉప సర్పంచ్ వెంకటరమణ, విహెచ్ఎలు, సిహెచ్ గణేష్, కే బాల వీరస్వామి పాల్గొన్నారు.

సీపీఆర్ పై అవగాహన

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : స్థానిక శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కార్డి యోపల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) పరీక్ష నిర్వహణ దాని ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఘనం గా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాఘవ కుమారి అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జి.ఎన్.వి.ఏ. బి.ఎస్. మహాలక్ష్మి (వైఆర్‌సి డిస్ట్రిక్ట్ బ్రాంచ్ అడ్మినిస్ట్రేటివ్ మెంబర్) , పి. రాంబాబు (రెడ్ క్రాస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. రాఘవ కుమారి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి సీపీఆర్ వంటి ప్రాథమిక రక్షణ పద్ధతులపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అత్యవసర పరిస్థితులలో ఇతరుల ప్రాణాలు కాపాడటానికి ఈ నైపుణ్యం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ జి.ఎన్.వి.ఏ.బి.ఎస్. మహాలక్ష్మి మాట్లాడుతూ, సమాజ సేవలో యూత్ రెడ్ క్రాస్ పాత్రను కొనియాడారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుతాయన్నారు.

ఈ సందర్భంగా రెడ్ క్రాస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి. రాంబాబు సీపీఆర్ పరీక్ష అంటే ఏమిటి, దానిని ఎప్పుడు, ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై విద్యార్థులకు వివరణాత్మక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యూత్ రెడ్ క్రాస్ సభ్యులు వి.బి.టి. సుందరి, వెంకాయమ్మ, జార్జ్ టాగూర్, ప్రియరంజని, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా బి. సౌభాగ్య లక్ష్మీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్..భాస్కర్ రెడ్డి, వివిధ వైద్య విభాగాల హెచ్ఓడీలు, వైద్యులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-కొవ్వూరు: బీఎంపీ మెడికల్ ప్రాక్టీస్నర్ల అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్ స్టార్ హాస్పిటల్ రాజమండ్రి ప్రత్యేక ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని కొవ్వూరు లీటరరీ క్లబ్లో నిర్వహించారు. న్యూరో అండ్ స్పైన్ సర్జరీ, క్లినికల్ కార్డియాలజీ, క్రిటికల్ కేర్, యూరాలజీ వంటి వైద్య విభాగాలపై ప్రత్యేక నిపుణుల సలహాలు అవగాహనా కార్యక్రమం జరిగింది. డాక్టర్. ఎన్. సుధాకర్ కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ క్లినికల్ కార్డియాలజిస్ట్ జమ్ము కోదండ రామ్ కన్సల్టెంట్ బ్రెయిన్ అండ్ స్పైన్ సర్జన్ డాక్టర్ భాగ్య ప్రీతి, ప్రసూతి మరియు స్త్రీల వైద్య నిపుణులు డా. కె. హరీశ్, కన్సల్టెంట్ యూరాలజిస్ట్ గౌరవ అతిథిగా వై.వై.ఎస్. రామకృష్ణలు మాట్లాడారు. అతిథులుగా వి. శ్రీనివాస్, పి.వి.వి. రమేష్, తోట రామాంజనేయులు, కారింకి మనోహరం,జిల్లా కార్యవర్గ సభ్యులు గెల్లా కేశవ, పి. సత్తిరాజు, ఐ. రవి ప్రకాష్, సంఘ సహాయ దర్శి సంఘ సభ్యులు పాల్గొన్నారు.